# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12ఆదివారం 01 డిసెంబర్ 2024 Digital Edition

# రుణమాఫీపై చర్చకు సిద్ధమా?



ప్రజా గొంతుక డెస్క్ పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో నా కంటే మీకే బాగా తెలుసు అంటూ గులాబీ పార్టీపై సెటైర్లు వేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.తెలంగాణలో రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోదీ సిద్ధమా? అని ప్రశ్నించారు. చర్చకు ఎవరు వచ్చినా తాము సిద్ధమే అంటూ సవాల్ విసిరారు. రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదంటూ ఘాటు విమర్శలు చేశారు. మహబూబ్‌నగర్‌లోని అమిస్తాపూర్ రైతు పండుగ ముగింపు సభ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు, కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న రైతుల రుణమాఫీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతేడాది నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నవంబర్ 30 ప్రాధాన్యత ఉన్న రోజు. గతేడాది ఇదే రోజున మీరు నాకు అండగా నిలబడ్డారు. నాకు ఈ అవకాశం వస్తుందని ఏనాడూ అనుకోలేదు. ఆనాడు పాలమూరు బిడ్డల కన్నీళ్లను నేను చూశాను. 70 ఏళ్ల తర్వాత మళ్లీ పాలమూరు బిడ్డకు పాలించే అవకాశం వచ్చింది. పాలమూరు కష్టాలు నాకు తెలుసు. రైతుల కష్టాలు కూడా నాకు తెలుసుఏడాది పాలనలో రూ.54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం. ఏడాది క్రితమే నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించాం. సీఎం పదవి బాధ్యత.. జవాబుదారితనంతో పని చేస్తున్నాను.ఈరోజు వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తామన్నది మా ప్రభుత్వం కాదా?. పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో నా కంటే మీకే బాగా తెలుసు. ఆనాడు వరి వేస్తే ఉరే అన్నది కేసీఆర్ కాదా?. కాళేశ్వరానికి లక్షా రెండువేల కోట్లు ఖర్చు పెట్టారు. కాళేశ్వరం నుంచి నీళ్లు రాకపోయినా రికార్డు స్థాయిలో సాగు జరిగింది. గతంలో కాళేశ్వరం వల్లే పంటలు పండాయని చెప్పుకున్నారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదు. తెలంగాణలో రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోదీ సిద్ధమా?. బీఆర్ఎస్, బీజేపీ కలిసి వచ్చినా.. విడివిడిగా వచ్చినా చర్చకు మేం సిద్ధం. బీఆర్ఎస్ హయాంలో జరిగిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. రుణమాఫీ చేస్తా అని చెప్పి నాలుగు దఫాలుగా మాఫీ చేయలేకపోయారు. ఔటర్ రింగ్ రోడ్డును అమ్మేసి కేవలం రూ.11వేల కోట్ల రుణమాఫీనే చేశారు. పంటలకు కనీస మద్దతు ధర తెచ్చిన ఘనత మాది. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. ఆనాడు దివంగత మహానేత వైఎస్సార్.. రైతులను ఉచిత విద్యుత్ ఇచ్చారు. సమైక్య పాలనలో కంటే కేసీఆర్ వల్లే తెలంగాణకు నష్టం జరిగింది. పాలమూరులో గెలిచిన కేసీఆర్ జిల్లాకు ఏం చేశారు అని ప్రశ్నించారు.

# స్క్రిప్ట్ మీదేనా, ఆయనదా ?



## రోజాకు షర్మిల ఘాటు కౌంటర్..!

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో జరిగిన ఒప్పందంపై వైఎస్ జగన్ తాజాగా వివరణ ఇచ్చినా రాజకీయంగా రచ్చ మాత్రం ఆగడం లేదు. జగన్ వివరణపై ఆయన చెల్లెలు, పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించగా..వైసీపీ నేత ఆర్కే రోజా ఆమెకు కౌంటర్ ఇచ్చారు. దీనికి ఇవాళ కాంగ్రెస్ పార్టీ తరపున ఎక్స్ హ్యాండిల్ షర్మిల మరో కౌంటర్ ఇచ్చారు.గౌరవ మాజీ మంత్రి రోజా గారు.. ఇంతకు ఇది మీ రాతలా ? సాక్షి పంపిన స్క్రిప్టా ? లేక సకల శాఖ మాజీ మంత్రి రాసిందా? తెర వెనుక దాక్కొని మిమ్మల్ని ముందుపెట్టి అబద్ధాలను అందంగా వర్ణించే వాళ్లను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కొన్ని సూటి ప్రశ్నలు అడుగుతుందని వైఎస్ షర్మిల ఇందులో ఆమెను ప్రశ్నించారు. దేశంలో సోలార్ విద్యుత్ ధరలు గణనీయంగా తగ్గుతుంటే 25 ఏళ్ల కాంట్రాక్ట్ ఎందుకు చేశారని, 5 ఏళ్ల తర్వాత రూ 1.50 పైసలకే యూనిట్ ధర వచ్చునేమో కదా అని ప్రశ్నించారు.చంద్రబాబు హయాంలో సోలార్ పవర్‌కి ఎక్కువ పెట్టి కొన్నారు అంటున్నారు. 2019లో మీరు అధికారంలో వచ్చాకా దానిపై ఎందుకు దర్యాప్తు జరిపించలేదని ప్రశ్నించారు. టెండర్లు రద్దు చేశారు సరే.. మరి దాని వెనుక మర్మం ఏంటో విచారణ చేయాలి కదా ? 5 ఏళ్లు అధికారంలో ఉండి గుడ్డి గుర్రాలకు పళ్ళు తోమారా అని కడిగి పారేశారు? అటు తిప్పి,ఇటు తిప్పి ఇంగ్లీష్‌లో చెప్పినా, తెలుగులో చెప్పినా నిజాన్ని మాత్రం దాచలేరన్నారు. అమెరికా దర్యాప్తు సంస్థల కళ్లు మూయలేరన్నారు. అదానీ దగ్గర మీరు రూ.1750 కోట్లు లంచాలు తీసుకున్నది వాస్తమమని, దేశంలో ఎవడు కొనని అదానీ సోలార్ పవర్‌ను ముడుపుల కోసం మీరు కొన్నది వాస్తవమని తేల్చేశారు.

# వయనాడ్ ప్రజల గొంతునవుతా



ప్రజా గొంతుక డెస్క్ వయనాడ్ ప్రజలకు ఎంతో చేయాలని ఆశగా ఉన్నప్పటికీ.. అధికారంలో లేకపోవడం వల్ల అంతస్థాయిలో సాధ్యం కాకపోవచ్చని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.కానీ, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు. పారిశ్రామిక వేత్త అదానీపై అమెరికా ప్రభుత్వం అభియోగాలు మోపినప్పటికీ.. ప్రధాని మోదీ మాత్రం ఆయన్ని ప్రత్యేకంగా చూస్తున్నారని విమర్శించారు. ఇటీవల కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో ఆయన సోదరి ప్రియాంక గాంధీ విజయాన్ని పురస్కరించుకొని కొయ్‌కోడ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు ఆమెతో కలిసి రాహుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వయనాడ్ ప్రజలపై ప్రధాని మోదీ వివక్ష చూపుతున్నారని విమర్శించారు.“మీడియా, సీబీఐ, ఈడీ, ఆదాయపన్నుశాఖలను మోదీ తన అధీనంలో ఉంచుకున్నారు. అవేవీ మా వద్ద లేవు. అందుకే ప్రజల తరపున ప్రభుత్వంతో కొట్లాడాలని ఈ లోక్‌సభ ఎంపీ, నా సోదరి ప్రియాంకకు, యూడీఎఫ్ కూటమి నేతలకు చెబుతున్నా. వయనాడ్ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకు అందరం పోరాడుదాం. అదానీ సంస్థలకు రూ. వేల కోట్ల ప్రయోజనం కలిగించిన మోదీ.. వయనాడ్ ప్రజలను మాత్రం చిన్నచూపు చూస్తున్నారు. అభివృద్ధికి అడ్డుపడుతున్నారు” అని రాహుల్ విమర్శించారు.అంతకు ముందు వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి రాహుల్, ప్రియాంక శ్రద్ధాంజలి ఘటించారు.వయనాడ్ ఎంపీగా ఎన్నికైనందుకు చాలా ఆనందంగా ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజల కోసం పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని చెప్పారు. వయనాడ్ ప్రజల గొంతునై.. ఇక్కడి సమస్యలను పార్లమెంట్ వేదికగా వినిపిస్తానన్నారు.

# రాజకీయాలు బ్రేక్.. కేటీఆర్ సంచలన నిర్ణయం!

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ వైరల్గా మారింది. తాను రిఫ్రెష్ కావాలనుకుంటున్నానని.. అందుకే కొన్ని రోజులు రాజకీయాలకు, పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.రాజకీయ ప్రత్యర్థులు తనను మర్చిపోరని ఆశిస్తున్నట్లు ట్వీట్ చేశారు. కాగా నిన్న బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించింది. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ ఉద్యమ తీవ్రతను పెంచిందని.. నాడు కేసీఆర్ దీక్ష చేయకపోతే తెలంగాణ వచ్చేది కాదని బీఆర్ఎస్ శ్రేణులు అంటున్నారు.నిన్న కరీంనగర్ దీక్ష దీవాన్ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ అడుకుతినేదని సీఎం రేవంత్రెడ్డి అహంకారంతో అడ్డగోలుగా వాగుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రజాపోరాటాన్ని, అమరవీరులను కించపర్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు బీజేపీ నేతలు అనేక సార్లు.. ఒక గుజరాతీ వచ్చి విడిపించాడని... ఇంకో గుజరాతీ వచ్చి అభివృద్ధి నేర్పిస్తున్నాడని అంటున్నారని అన్నారు. ఇలాంటి వాళ్లతో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదం పొంచి ఉందని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేయకుంటే తప్పు చేసినవాళ్లమవుతం అని హెచ్చరించారు.



## రైతు పండగ మహిబుబ్ నగర్ బహిరంగ సభకి బయలుదేరిన పాపన్నపేట మండల నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట):



మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గారి ఆదేశాల మేరకు పాపన్నపేట మండలం మెదక్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు పబ్బతిప్రభాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో పాపన్నపేట మండల అధ్యక్షుడు గోవింద నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, రమేష్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు పాపన్నపేట మండల అన్ని గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి విట్టల్, లక్ష్మణ్ కార్యకర్తలు బహిరంగ సభకు భారీ ఎత్తున వెళ్లడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరిన మెదక్ రగ్బీ టీమ్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి):

ఈ నెల 5వ తేది నాడు చెగుంట లోని ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి రగ్బీ సెలెక్షన్ లో మెదక్ జిల్లాకు సెలెక్ట్ అయిన క్రీడాకారులతో ఈ నెల 30,వచ్చే నెల 1,2 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని స్టేడియం గ్రౌండ్ లో జరిగే యస్.జి. ఎఫ్ అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా జట్టు తరలి వెళ్ళడం జరిగిందని కొచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.గత సంవత్సరం మెదక్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించగా,బాలుర జట్టు తృతీయ స్థానం సాధించిందని ఆయన తెలిపారు.అండర్ 14 బాలికల జట్టులో లాస్య,కావ్య,ప్రవస్వీ,దేవి,కల్పన,విలక్షణ,శ్రావణ భార్గవి, నివేదిత,సాహితీ,శ్రావణి,అనురాధ,ఆశ్విత బాలుర విభాగంలో బాలు,కార్తీక్,దీక్షిత్,లక్ష్మణ్,నవదీప్,నందు,సాయితేజ,గణేష్,సాయి నయన్, శ్రీరామ్,శివకుమార్,నమృత్,టీమ్ కోచ్ లుగా మల్లీశ్వరి,శ్రీనాథ్ టీమ్ మేనేజర్లు గా ప్రవీణ్,నర్సింలు వ్యవహరిస్తున్నారని కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.

## పోస్ట్ మాట్రిక్ బాలబాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



హనుమకొండ పట్టణం జులైవాడలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల(వసతి గృహాన్ని)ఆకస్మికంగా తనిఖీలు చేశారు.నేరుగా విద్యార్థులకు అందిస్తున్న భోజనశాలను పరిశీలించారు.పిల్లలకు అందిస్తున్న మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాలలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా ఫోన్ ద్వారా విషయాలు చేరవేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత నెంబర్ విద్యార్థులకు అందించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలకు మెస్ చార్జీలు పెంచారాని,ఆహార విషయాలలో ఏటువంటి లోటుపాట్లు ఉన్న సమాచారం ఇవ్వాలని తెలిపారు.క్రమం తప్పకుండ తనిఖీలకు వస్తానని తెలిపారు.

## సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సర్వేలో భాగంగా మంత్రి కొండా సురేఖ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి



సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వేలో భాగంగా అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మదాయ శాఖమాత్యులు కొండా సురేఖ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వివరాలు నమోదు చేయించుకున్నారు.జిహెచ్ఎంసి డిప్యూటి కమిషనర్ రజనీకాంత్ రెడ్డి,సూపర్వైజర్గంగాధర్,ఎన్యుమరేటర్ రమేష్ ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సర్వే పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యం మేరకు వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేలా కార్యాచరణను అమలు చేయాలని అధికారులకు సూచించారు.ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ప్రజలంతా తప్పనిసరిగా సర్వేలో వివరాలు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని వారిని ఆదేశించారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ మహా యజ్ఞం విజయవంతమయ్యేలా సహకరించాలని మంత్రి కొండా సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి



హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి బొక్కలగూడెం గ్రామానికి చెందిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తల్లి కుల్ల అరుణ ఆరోగ్య అవసరాల కోసం 1 లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్ ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్,ఖీమానాయక్,కొండేటి బాలకృష్ణ,మరుపట్ల సాయికుమార్ ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజాబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## .డిసెంబర్ 5,6 తేదీలలో హలో బీసీ చలో ఢిల్లీ..ర్యాలీ బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా: నవంబర్:30






నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని , కేవీఎన్ కాలేజీలో, బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత ఆధ్వర్యంలో, విద్యార్థులు మరియు అధ్యాపకులతో, బీసీ నాయకులతో, ర్యాలీ నిర్వహించడం జరిగింది, మరియు డిసెంబర్ 5, 6 వ తేదీలలో జరుగు బీసీల సదస్సును విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున, విద్యార్థులు, నాయకులు పాల్గొనాలని.బీసీ మహా ధర్నా కార్యక్రమాన్ని, విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు ,బీసీ జేఏసీ,కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, మరియు బీసీ నాయకులు, టిడిపి నాయకులు, చవల వెంకటేశ్వర్లు యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## రైతు పండుగ మహాసభను విజయవంతం చేయాలి

41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి,సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రైతు పండుగ మహాసభను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్(తబ్బు) పిలుపునిచ్చాడు.తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చెయ్యాలని సంకల్పంతో రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు.గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిటుబాటు ధర లేక బోనస్ ఇవ్వకుండా కెసిఆర్ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పదివేల రూపాయల నష్టపరిహారం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎండి యూసుఫ్(తబ్బు)కొనియాడారు

## రైతు పండగ మహిబుబ్ నగర్ బహిరంగ సభకి బయలుదేరిన పాపన్నపేట మండల నాయకులు.



ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట):

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గారి ఆదేశాల మేరకు పాపన్నపేట మండలం మెదక్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు పబ్బతిప్రభాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో పాపన్నపేట మండల అధ్యక్షుడు గోవింద నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, రమేష్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు పాపన్నపేట మండల అన్ని గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి విట్టల్, లక్ష్మణ్ కార్యకర్తలు బహిరంగ సభకు భారీ ఎత్తున వెళ్లడం జరిగింది.

## మంత్రి కొండా సురేఖ తక్షణమే బెషరతుగా క్షమాపణ చెప్పాలి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ఆర్ఎస్ ప్రవీణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖ తక్షణమే బెషరతుగా క్షమాపణ చెప్పాలని మీడియా సమావేశంలో వెల్లడించిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పుష్పిత లయ.బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సురక్ష గ్రీన్ మెడోస్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తా.

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ... కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచంపల్లి సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను శనివారం కలిసి కాలనీ లో నెలకొని ఉన్న మౌళిక వసతులైన రోడ్ల నిర్మాణం, మంజీరా నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పరచామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త కాలనీలు వెలుస్తున్నాయని రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని బృహత్ ప్రణాళికతో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు అధ్యక్షులు పి.వెంకటేశ్వర గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీరాములు, ఉపాధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి, పి. సుధాకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి మైసయ్య గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సాంబశివరావు, అమర్నాథ్, భాస్కర్ రెడ్డి, వి.ఆర్.నాయుడు, మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు రావాలని ఎమెల్సీ కి ఆహ్వానాలు



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభకార్యాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## విద్యార్థులు అన్నిక్రీడా పోటీల్లో రాణించాలి..



శంభీపూర్ క్రిష్ణ కౌన్సిలర్ ...దుండిగల్ మున్సిపల్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని ది ఇంగ్లీష్ స్కాలర్స్ హై స్కూల్ వారు ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ , గేమ్స్ యొక్క కార్యక్రమమ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా క్రీడా పోటీ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొమెంటోలనూ అందజేశారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలి, అదేవిధంగా అన్ని క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని రాణించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం,స్కూల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని అనారోగ్యం ఉన్న ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన బి.వెంకటమ్మ, ఎన్.రాధికలకుముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 51,000/-, 40,000/- చెక్కులను ఇద్దరికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లకు భాదిత మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, దుగ్యాల సాయిప్రసాద్,రామచంద్ర రెడ్డి, ప్రవీణ్, రంగారావు, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బండి సాయి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వృధ్ధురాలికి ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల చేయూత

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధిబీ నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:30**



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం పాల్తితండ గ్రామానికి చెందిన బాణావత్ చమ్మ అనే వృధ్ధ మహిళ ఒంటరిగా నివసిస్తోంది. ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో మంచానికే పరిమితమైంది. అదే గ్రామానికి చెందిన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాల్తి శంకర్ నాయక్ ద్వారా తెలుసుకున్న అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్, ఫౌండేషన్ సభ్యుల సహకారంతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ధర్మ రక్షా ఫౌండేషన్ అన్ని వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుందని, భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అనుముల నవీన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారు కమ్మంపాటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పాల్తి శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు చింతకాయల అంజి, సహ కార్యదర్శి కొండపల్లి సైదులు, కోశాధికారి కడమంచి నగేష్, త్రిపురారం మండలం అధ్యక్షులు ధనావత్ గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి లచ్చు నాయక్, దేగావత్ జగన్ నాయక్, పాల్తి హరిలాల్, బాణావత్ కృష్ణ నాయక్, బాణావత్ సాగర్ నాయక్,మరియూ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దుమ్ముకాలుష్యంతోఆరోగ్యాలుదెబ్బతింటున్నాయి

రొంపిమల్ల గ్రామ ప్రజలు.... ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మండలంలోని రొంపి మల్లారం మల్లారం సిరిపురం మరియు ఇతర గ్రామాలలో భారీ వాహనాలు ద్వారా మట్టి కంకరు పెద్ద ఎత్తున తోలకం చేపట్టడం వల్ల స్థానికంగా రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి వాహనాల రాకపోకలు కారణాల రీత్యా పెద్ద ఎత్తున దుమ్ము ధూళి గ్రామాలలోని ఇళ్లలోకి మనుషుల మీదకు చెట్ల మీదకు పడుతుంది దీనివల్ల ఇప్పటికే పలువురు శ్వాసకోశ ఊపిరితిత్తులు సమస్య ఉబ్బసం ఆయాసం వంటి సమస్యలకు గురై ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం వైపు నుండి గాని సంబంధిత కాంట్రాక్టర్ల వైపు నుండి గాని ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం గానీ ప్రజలను అప్రమత్తం చేయడం గానీ ఏ చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలియజేశారు. కేవలం ఒకసారి నీళ్లు చల్లి చేతులు దులుపుకోవడం వాహనాలు వేగంగా వెళ్లడం రోడ్డు ఇబ్బందికరంగా ఉండడం ఈ రోడ్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ద్విచక్ర వాహనదారులకు ఆటోవాలాకు కార్లలో ప్రయాణం చేసే వారికి తీవ్రమైన ఇబ్బంది ఎదురవుతుంది. కాబట్టి వెంటనే రోడ్డు ఏర్పాటు చేయాలని పరిమితి మించిన వాహనాలు ఈ రోడ్లో నడపవద్దని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు శీలం నరసింహారావు డిమాండ్ చేశారు. రొంపిమల్ల గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ రొంపి మల్ల గ్రామ సిపిఎం కార్యదర్శి కాలసాని కృష్ణ పుల్లయ్య మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలో స్కూళ్లు బంద్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బోనకల్ మండలంలో స్కూళ్లు బందు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు ఒక జిల్లాలో ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థుల అనారోగ్యానికి గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి గుగులోత్ నరేష్ అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నాసిరకం భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు పిట్టలగా రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళుండి చూడలేని కబోదిలా వ్యవహరి స్తుందన్నారు తక్షణమే రాష్ట్రంలో ఈ విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘట్టానలను జరక్కుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బందు కి సిపిఎం పార్టీ బోనకల్ మండల కమిటీ మద్దతు తెలియజేసింది తదన అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల కచ్చితంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ధరావత్ నరేష్ బానోతు దుర్గ మరీదు వెంకీ షేక్ అజిత్ వల్లంకొండ అభి చింతపండు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మధిర డివిజన్ మహాసభ జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



సిపిఎం పార్టీ మధిర డివిజన్ మహాసభలు స్థానిక మల్లారం గ్రామంలో నిర్వహించడానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులుసిపిఎం పార్టీ మధిర నియోజకవర్గస్థాయిలో ఎర్రుపాలెం మధిర బోనకల్ చింతకాని ముదిగొండ మండలాల నుండి సుమారుగా 500 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులతో మహాసభ నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు తెలియజేశారు. డిసెంబర్ 8వ తేదీన ఈ మహాసభ మల్లారం గ్రామంలో అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా పార్టీ నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ ప్రదర్శన కళాకారుల కళారూపాలు నృత్య రూపకాలు నిర్వహించనున్నట్లు గ్రామమంతా పార్టీ తోరణాలతో ఎర్రజెండాలతో అలంకరించనున్నట్లు గ్రామ సర్పంచ్ ఉపేంద్ర తెలియజేశారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతే నేను సుదర్శన్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు పార్టీ జిల్లా ఇతర నాయకులు ఈ మహాసభల్లో పాల్గొననున్నారు మధిర నియోజకవర్గం లో ఉన్న పలు ప్రజా సమస్యలను పరిష్కారం కోరుతూ పలు తీర్మానాలను ఆమోదించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు తెలియజేశారు. ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి తేలప్రోలు రాధాకృష్ణ పార్టీ మల్లారం గ్రామం శాఖ కార్యదర్శి షేక్ ఉద్దండ సాహెబ్ గుండ్లపల్లి లక్ష్మీనారాయణ షేక్ నాగులు మీరా దస్తగిరి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిరుమణి దశరథం మృతి విషయం తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు, బాధిత కుటుంబానికి తమ ట్రస్టు ద్వారా ?3,000/- ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా, తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ గారు ?2,000/- ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఆపన్న హస్తంగా నిలుస్తామని, తదుపరి అన్ని అవసరాలకు ట్రస్టు అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్,మోహన్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,జనార్ధ గౌడ్,యాదయ్య గౌడ్,తిరుపతి,మల్లేష్,వెంకటేష్ గౌడ్,కృష్ణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సత్తిరెడ్డి,కృష్ణయ్య గౌడ్,గుండ్రాతి శంకర్ గౌడ్

# ఫుడ్ పాయిజన్ కి కారణమైన వారిని శిక్షించాలి

విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం.
పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్30)



ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే ఫుడ్ పాయిజన్ ఘటనలు అని పీడీఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పాయిజన్ కి కారకులను శిక్షించాలని, రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనంలో అనేకమంది విద్యార్థులు అనారోగ్యాల గురైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలని ప్రభుత్వ పాఠశాలల బంద్ ను పీడీఎస్ యు అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాల తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్ లలో,గురుకుల పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు అన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్నం విద్యార్థులు పౌష్టికంగా ఉండాలని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారు కానీ అవి ఏ ఒక్కటి అమలు కావడం లేదు అన్నారు. విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం లోపం ఉండడం వల్ల కలుషితం అయ్యి అనేకమంది విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యలో ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో రెండుసార్లు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఫుట్పాయిజన్ కావడం అనేది అది కూడా అధికారుల పర్యవేక్షణ లోపం, ఇది వాళ్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిపోతున్న ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి నియమించలేదు అన్నారు. విద్యా సంస్థలపైన పర్యవేక్షణ లేదు అన్నారు. చాలా ఎంఈఓ పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు అసలే లేవు అన్నారు. అదే విధంగా ప్రయివేటు,కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షణ చేయని సూర్యాపేట విద్యాశాఖ అధికారిని టర్మినేట్ చేయాలన్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి, ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఫుడ్ పాయిజన్ కారకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పీడీఎస్యు ఆధ్వర్యంలో మంత్రుల, ఎమ్మెల్యే ల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా నాయకులు సూరం విజయ్, వినయ్, మాతంగి విజయ్, వంటికొమ్ము నగేష్,వివేక్, సాయి, శ్రీకాంత్, రాజు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల మడుగు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కళాయాత్ర

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







ఖమ్మం జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశానుసారం జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ వారి యొక్క ఆధ్వర్యంలో “తెలంగాణ సాంస్కృతిక సారధి” చాపల మడుగు కోటేశ్వరరావు బృందంచే ప్రజా పాలన కళాయాత్ర ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలోని కలకోట బ్రాహ్మణపల్లి చొప్పకట్ల పాలెం గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి యొక్క సంవత్సరం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమలు చేస్తున్నటువంటి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ ల గురించి ఈ కళ జాతలో వివరించడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు గురించి ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిన విధానము గురించి 500 కి గ్యాస్ ను అందిస్తున్న విధానమును గురించి మాట పాట ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామాల సెక్రటరీలు ప్రజలు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న కళాకారులుచాపలమడుగు కోటేశ్వరరావు బృందం మునగాల వెంకటరత్నం బీరెల్లి రమణ కొమ్ము రమేష్ మేడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

మండలపశు వైద్యాధికారి సౌమ్య రెడ్డి. ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట)





పాపన్నపేట్ మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణ లో తగు జాగ్రతలు తీసుకోవాలని పాపన్నపేట మండల పశువైద్యాదికారి డాక్టర్ సౌమ్య రెడ్డి శనివారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక గర్భస్త పరీక్షలు నిర్వహించి తగిన. మందులు అందజేశారు ఈ సందర్భంగా ఆమె రైతులకు పశుపోషణ పై అవగాహనా కలిపిస్తూ పాడి పశువులు పెయ్యాలు సకాలంలో ఎదకు వచ్చేలా మరియు చుడి కట్టేలా చూడాలని అన్నారు. మరియు ప్రతీ పశు వుకు వ్యాధి నిరోధక పోషణ గురుంచి వివరించారు. ఈ సందర్భంగా శిభిరంలో 57 పశువులకు గర్భస్థ పరీక్షలు 18 పశువులకు సాధారణ చికిత్సలు11 పశువులకు గార్భాదారణ టీకాలు.52దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున పాటిల్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సలావుద్దీన్, సతీష్ కుమార్, గోపాల్, శివాజీ, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు షర్ఫుద్దీన్, సాయిలు, బాలరాజ్, సిబ్బంది యాదయ్య సుధాకర్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలోఅస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ

ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వంఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి ఘటనకు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి ఆధ్వర్యంలో పెబ్బేర్ విద్యాసంస్థలు బంద్ విజయవంతం.
ప్రజా గొంతుక పెబ్బేర్






పెబ్బేరు: రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ , ఆంజనేయులు మండిపడ్డారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా %బాఫీ×% ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బందులో భాగంగా పెబ్బేరు మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బందు చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా,920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రి పాలైనరన్నారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని,పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ,శేఖర్ సూరి అజయ్ శివ గణేష్ బాలు అంజి పాల్గొన్నారు

## రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా లో డిప్లమా గ్రాడ్యుయేషన్ పొందిన

దుర్గం కరుణ శ్రీ ( హెప్సిబా ) ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 30) సూర్యాపేట:బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ సతీమణి దుర్గం కరుణ శ్రీ ( హెప్సిబా ) రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా,క్యాంపస్ నందు ఫౌండర్ /ప్రెసిడెంట్ రెవ. యన్.వై. థోరట్ డా. సంజయ్ మరియు కాతి థోరట్, రెవ. కెన్నెత్ డబ్ల్యూ హెగేన్ - రేమా ప్రెసిడెంట్ యు. యస్. ఏ.ల ద్వారా సిస్టర్ దుర్గం కరుణ శ్రీ (హెప్సిబా ) ప్రభాకర్ బైబిల్ ఆధ్యాత్మిక డిప్లొమా గ్రాడ్యుయేషన్, పరిశుద్ధత్మ యొక్క మార్గదర్శకత్వం డిప్లమా థియ్యోలజి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ మరియు అభిషేకం పొందినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ పొందటం ఎంతో సంతోషం గా ఉందని.దేవుని పరిచర్య కొరకు నన్ను పురికొల్పి 6 వ తరగతి చదివిన నన్ను నా భర్త 10 వ తరగతి మరియు ఇంటర్ మీడియట్ చదివించి,ఇప్పుడు నాగార్జున విశ్వావిద్యాలయం గుంటూరు, దూర విద్యా కేంద్రం లో బి. ఏ. చదివిస్తూ, ఏమి రాని నన్ను ఇంగ్లీష్ మిడియంలో బైబిల్ కోర్స్ చదవటానికి ప్రోత్సహ పరిచిన నా భర్త గురించి ఎంత చెప్పిన తక్కువే అనీ అన్నారు.ఆలాగే నా కొరకు ప్రార్ధన చేసిన సంఘ బిడ్డలందరికి ప్రభు పేరట వందనాలు తెలుపుతూ,నేను బేతెస్థ మినిస్ట్రీస్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# రైతు పండుగకు బయలుదేరిన మండల రైతులు




భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరిన రైతులు
వలిగొండ నవంబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండిమహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండుగకు మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో రైతు పండుగ సదస్సుకు బయలుదేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి హామీలను అమలు చేస్తూ రైతులకు రైతు రుణమాఫీ, రైతులు పండించే సన్న వడ్లకు 500 బోనస్, రైతు బీమా, ఎరువు తయారీకి అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు మార్కెడ్ ధర ధాన్యం కొనుగోలు అంశాలపై రైతు పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు రైతు పండుగను విజయవంతం చేయాలని మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్, రైతు కన్వీనర్ మామిడి నరేందర్ రెడ్డి, నారగోని పాండు, ఎస్.కె. రసూల్, మండలంలోని వివిధ గ్రామాల రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్టల్ వసతులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట నవంబర్ 30



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో, పెద్ద కోడే పాక పాఠశాలను భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వసతులను పరిశీలించారు హాస్టల్లో విద్యార్థులకు టాయిలెట్స్ డోర్స్ సరిగా లేవని,భోజనం ఉడకకపోవడంతో,ముదిరిన కూరగాయలను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారుఎన్ ఎం జె పి లోని భోజనశాల, వంటగది,స్టోర్ రూమ్, విద్యార్థుల తరగతి గదులను తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థకు గురై చనిపోతున్నారని తెలిపారు.హాస్టల్లో కొత్త బియ్యం కాకుండా పాత బియ్యాన్ని అందించాలని కోరారు. చలికాలంలో అందించవలసిన దుప్పట్లను అందించలేదని ఆరోపించారు. స్నానం చేయడానికి వేడి నీళ్లు కూడా విద్యార్థులకు అందుబాటులో లేదని అన్నారు. హాస్టల్స్ సమస్యల మీద వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏడు రోజులపాటు సంక్షేమ హాస్టలను సందర్శించి అక్కడ జరిగే లోటుపాట్లను సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. హాస్టల్లో జరిగే పొరపాట్లను సవరించుకోవాలే తప్ప ప్రతిపక్షాలపై దాడికి దిగడం సరైంది కాదని అన్నారు. మంత్రి సీతక్క ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన ఆరోపణలు విడ్డూరమైనవని అన్నారు. ఆయన సంక్షేమ హాస్టల్స్ ను గాడిన పెట్టి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించారని తెలిపారు. అలాంటి వ్యక్తిపై విమర్శలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న అందరూ బాగుండాలనే సదుద్దేశంతో పని చేయాలని అన్నారు. తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు హాస్టల్లో రాత్రిపూట నిద్రించి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించినట్లు తెలిపారు. అదేవిధంగా అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు హాస్టల్స్ ను సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి, యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గోవిందపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ నాయకులు గంట శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి, గడిపే విజయ్, కొమ్ముల శివ, అమ్మ అశోక్, గణేష్, కరుణ్ బాబు, సంతు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను మూసివేయిస్తాం గుడుంబాను నిర్మూలిస్తాం

ఎస్సై ప్రమోద్ కుమార్ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట నవంబర్ 30




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మండలంలోని పత్తిపాక గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి ఆధ్వర్యంలో హరిజనవాడలో ప్రతి నెల చివరి వారంలో జరిగే పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలు తెలుసుకొని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడంలో పౌరహక్కుల సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రభావతి అన్నారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేదని, వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బెల్ట్ షాపులు, గుడుంబా వల్ల యువత బానిసలుగా మారి తమ కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని యువత సభ దృష్టి తీసుకురాగా ఎస్ఐ ప్రమోద్ కుమార్ బెల్ట్ షాపులను మూసి వేయిస్తామని, గుడుంబాను నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్ల సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని ఎంపీడీవో ఫణీంద్ర తెలిపారు. అనంతరం అంబేద్కర్ సామాజిక సేవా సమితి అధ్యక్షులు గజ్జి సదయ్య ఎంపీడీవోను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బిక్షపతి, ఆర్ఐ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన సబ్బని వెంకట్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్






జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని శనివారం ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులకు నోచుకోకపోవడం సరికాదన్నారు. ఆస్పత్రిలో గుండె వైద్య నిపుణుడు ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇటీవల మృతి చెందిన అధికార పార్టీ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ కు చెందిన అడ్వకేట్, జర్నలిస్ట్ శ్యామ్.. మైనర్ చెస్ట్ పెయిన్ వల్ల మృతి చెందారని వారికి సరైన సమయంలో తగు ట్రీట్మెంట్ అందినట్లయితే బతికేవారని పేర్కొన్నారు. హుజురాబాద్ తో పాటు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్డియాలజిస్ట్ ఉండాలని స్థానిక నియోజకవర్గ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కరీంనగర్, హన్మకొండ జిల్లా కేంద్రాల నడుమ ఉన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంకా ఎందుకు అభివృద్ధి చెందడం లేదని అడిగారు. విద్య, వైద్యం ఉపాధి పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య, ఉపాధి ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికీ వైద్యం విషయమై వ్యవస్థలో నిర్లక్ష్యం వహించడం సరికాదని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం కొట్లాడుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. హుజరాబాద్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీ, కంపెనీల ఏర్పాటు కోసం నాయకులు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. సమర్థవంతులైన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు ఈ విషయమై ఎందుకు వినతి పత్రాలు సమర్పించడం లేదని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికి సైతం ఫిట్ నెస్ టెస్టులు ఉండాలని అభిప్రాయపడ్డారు.



## కళ్యాణలక్ష్మి షాదీముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:గీసుకొండ మండలంలో కొనాయా మాకుల రైతు వేదిక ప్రాంగణంలో పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు మరియు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా దేవాలయాలు సందర్శించిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ భద్రకాళి అమ్మవారిని,వేయి స్తంబాల దేవాలయాన్ని మరియు ఐనవోలు మల్లిఖార్జున స్వామి వార్లను వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈరోజు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు,అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం శాలువాతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిడిపి సభ్యత్వ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ మరియు మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు నూనె వెంకటేష్ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ పిపల్ పహాడ్ గ్రామంలో సభ్యత్వ కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొంటున్నారు. అని అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ లుగా గెలుపొందుటకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలను కొరినారు. ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, మండల కార్య నిర్వహణ కార్యదర్శి తడక కొటేశ్వర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, ఎలకరాజు రంగయ్య, ఎర్ర అశోక్, సినియార్ నాయకులు ఉప్పుతోట రాములు,నూనె బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె పి పాఠశాలను సందర్శించారు పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్



ప్రజా గొంతుక పెబ్బేర్

మధ్యాహ్నం విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని అన్నం పప్పు కూరగాయలను చూశారు విద్యార్థులతో వెంకటన్న గౌడ్ మాట్లాడుతూ ఆహారం మంచిగా ఉందా లేదా గుడ్లు టైం టేబుల్ ప్రకారంగా భోజన వసతి కల్పిస్తున్నారా లేదా లేని విషయంలో తనకు తెలియజేయాలని విద్యార్థులను ప్రాధేయపడ్డారు ప్రస్తుతం అలాంటి సమస్యలు ఏమీ లేవని ఉన్నత సమ్మర్నే సంప్రదిస్తామని విద్యార్థినిలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిసి నాయకులు విద్యార్థినిలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ యూనిఫారాన్ని ధరిస్తున్నందుకు మనమందరం గర్వపడాలి



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన పోలీస్ కానిస్టేబుళ్ళకు సూచించారు. తొమ్మిది నెలల పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించేందుకుగాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం సమావేశమయ్యారు.ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా,123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు.అలాగే శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మూడు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పరుషులు కాగా,43 మంది మహిళ ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ల వున్నారు. ఈ సందర్భంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళ్ళు,వెస్ట్జోన్‌కు 119 మంది, ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళ్ళు కాగా,మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించడం జరిగింది.నూతన పోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్యేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూక ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమని,ఈ పోలీస్ ఉద్యోగం ద్వారా ప్రజలకు మంచి చేయడం ద్వారా మీపై ప్రజలకు గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు,మీకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని,మీరు నిర్వర్తించే విధులతో సమాజంలో భరోసా కలిగితే పోలీసులు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని,విధి నిర్వహణలో ఎన్నిఒతిళ్ళు వచ్చినే కంగారు పడకుండా ఓర్పు,సహనంతో విధులు నిర్వహించాలి.శాఖ పరమైన ఎలాంటి సమస్యలు వుంటే అధికారుల దృష్టికి తీసుకవస్తే వాటిని అధికారులు పరిష్కరిస్తారని పోలీస్ కమిషనర్ నూతన కానిస్టేబుళ్ళకు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్,ఏ.ఓ రామకృష్ణ, ఏసిపి అనంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్,శ్రీధర్‌తో పాటు పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.

# రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్న బిజెపి

రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసినప్పుడే రైతులకు పండుగ

ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి మూసి ప్రక్షాళన పేరుతో కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగిస్తున్న రేవంత్ ప్రభుత్వం

సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మహాసభల లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు








ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రాజ్యాంగ విలువలను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.శనివారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోనిసుమంగళి ఫంక్షన్ హాల్( మల్లు స్వరాజ్యం నగర్, ఉప్పల కాంత రెడ్డి ) ప్రాంగణంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, మద్దెల జ్యోతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సిపిఎం జిల్లా మహాసభలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మరోపక్క అంబేద్కర్ ను, రాజ్యాంగాన్నిపొగుడుతున్నారని అన్నారు.రాజ్యాంగం లోని మూల సూత్రాలైనప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయంవంటి వాటినితుంగలో తొక్కుతుందనిఅన్నారు.మరోపక్క రాష్ట్రాల హక్కులనుకాలరాస్తుఒకే దేశం,ఒకే పన్ను,ఒకే మతం,ఒకే ఎన్నికఅంటూరాజ్యాంగ విలువలను సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలనుఅమలు చేస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిరైతు పండుగ అనిఅంటున్నారనిరైతులకు ఇచ్చిన హామీలుఅమలు జరిగినప్పుడేరైతులకు పండుగఅన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 మాసాలు అవుతున్న ఇచ్చిన హామీలైనరైతుల రుణమాఫీ,రైతు భరోసా,వ్యవసాయ కార్మికులకు 12000, కౌలు రైతులకు సహాయం, మహిళలకు 2500, అర్హులైన పేదలకు ఐదు లక్షలకు ఇంటి నిర్మాణం వంటి హామీలు నేటికీ కాలేదన్నారు. రైతాంగానికి అన్ని పంటలకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చిత్తశుద్ధిగా అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందనిఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు కాక మరో 13వాగ్దానాలు అమలు చేసిందనిఅమలు చేసిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతటీఎస్ ను టీజీగా, రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహంతప్పఏ ఒక్కటిచేయలేదన్నారు.మూసి ప్రక్షాళన పేరుతో1,50 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. మూసి మురికిలేకుండా చేయాలన్నారు. ఫార్మా ఇండస్ట్రీ నుండి వస్తున్నరసానిక వ్యర్థ పదార్థాలను రాకుండా చూడాలన్నారు.మూసి వ్యర్థాలను ప్లాంట్ల ద్వారా శుద్ధి చేయాలని కోరారు.మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాతనే కూల్చాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల లాభాల కోసం మూసి ప్రక్షాళన అంటూ రేవంత్ ప్రభుత్వం ముందుకొచ్చిందని విమర్శించారు. అదాని దగ్గర 100 కోట్ల రూపాయలు రేవంత్ ప్రభుత్వం సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ఇచ్చిందన్నారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంబానీ, ఆదానిల పై యుద్ధం చేస్తున్నానని చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం అదాని వద్ద 100 ఓట్ల విరాళం ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ముందుకురావడం లేదన్నారు. కేసుల భయంతో బిజెపి దుర్మార్గాలను ప్రశ్నించడం లేదనిఅన్నారు. బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు మాత్రమే నికరంగా పోరాడుతారని అన్నారు. తెలంగాణ సాయిధ పోరాట అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోదాం.... సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలంగాణ సాయుధ పోరాట వారసుల వారసత్వాన్ని ముందుకు తీసుకపోవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సూర్యాపేటకుఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. ఎన్నో త్యాగాలు, ఎన్నో బలిదానాలకు నిలయమైనసూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వంమతం పేరుతోరాజకీయం చేస్తుందన్నారు.ఈ దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజలపై మత చిచ్చు పెడుతూ రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ మతోన్మాద చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలో మైనార్టీలకు, దళితులకు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. దేశంలోని కోట్లాదిమంది ప్రజల సంపదను అంబానీ, ఆదానీలకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. లాభాలనుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతుంటే పెరిగిన ధరలను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. కెసిఆర్ ను తలపించేలా రాష్ట్రంలో రేవంత్ పరిపాలన కొనసాగుతుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం సూర్యాపేట జిల్లాలో ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నిర్మాణ నివేదికను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ మహాసభల ప్రారంభానికి సూచికంగా పార్టీ పతాకాన్నిసిపిఎం సీనియర్ నాయకులు పారేపల్లి వెంకయ్యఆవిష్కరించారు.అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీలో పనిచేసి మృతి చెందిన అమరవీరులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వంవెంటనే కృషి చేయాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు తీర్మానం ప్రవేశపెట్టగా ఆ తీర్మానాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి బలపరిచారు. ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక



# ప్రధాన రహదారి ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు


పట్టించుకోని అధికారులు.వలిగొండ నవంబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి. మెయిన్ రోడ్డు పోస్ట్ ఆఫీస్ దగ్గర.ప్రమాదకరంగా ఉన్న కల్వర్టును పట్టించుకోని నాధుడే లేక రహదారి వెంబటి గత ఐదు ఆరు సంవత్సరాలుగా ప్రమాద అంచునున్న కల్వర్టు పై కప్పు లేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులకు , వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను ప్రజలని ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని సంబంధిత అధికారులని గ్రామపంచాయతీ అధికారులని వలిగొండ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక పతినిధి:శాయంపేట నవంబర్ 30



హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోగిల తిరుపతి తల్లి కోగిల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శనివారం మృతురాలి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈసందర్భంగా వారివెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్,కుసుమ శరత్ , పిఎసిఎస్ డైరెక్టర్ గంట శ్యాంసుందర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రు ఆదిరెడ్డి, అమ్మా అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 30:



అల్లాపూర్ ఐదో శక్తిపీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు దేవస్థానం ఈవో పురేందర్ కుమార్, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఉభయ ఆలయాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల చేత తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచన మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు.

# గుర్రంపోడు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి అభిషేకం.



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిరాణా షాపు యజమాని నాళ్ళ వినోద్- దుర్గాభవాని దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం,విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు మోపూరి కిరణ్ కుమారాచార్యులు,దేవాలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్, వైస్ చైర్మన్ వెలుగు బిక్షం,మండల కేంద్రానికి చెందిన భక్తులు మాజీ ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య,నల్లా వెంకన్న,వడ్డెగోని రాంబాబు,సైదులు,పోలేపల్లి యాదయ్య,మోపూరి లింగారెడ్డి, చందా లింగారెడ్డి,ఇటికాల నాగరాజు,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగకు బయలుదేరిన రైతులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 30 :




మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రం నుండి శనివారం మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతుల తరలి వెళ్లారు. మహబూబ్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు పండగ విజయవంతం చేసేందుకు పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో రైతులు తరలి వెళ్లారు. రైతు పండుగ విజయవంతం చేసేందుకు భారీ జన సమీకరణతో బయలుదేరారు.

# పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ చేసి తక్షణమే పేస్కేల్ అమలు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట):



మండల కేంద్రమైన పాపన్నపేటలో ఒక రోజు నిరసన దీక్ష,గత ఏడాది సెప్టెంబర్ 13న హనుమకొండ నగరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలుపుతూ నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజులలో మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా మా సమస్యలు పరిష్కారం కాలేదు, కావున ఇచ్చిన హామీ అమలు చేయాలని మండల వనరుల కేంద్రం పాపన్నపేటలో నిరసన దీక్ష చేయడం జరిగింది వెంటనే ప్రభుత్వం స్పందించి మా %బాబూ% ఉద్యోగుల అందరినీ రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో డిసెంబర్ మొదటి వారంలో సమ్మెకు వెళ్తామని, హెచ్చరిస్తున్నామని.ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది సిఆర్పిలు, ఐ ఈ ఆర్ పి డబ్ల్యు, ఎం ఐ ఎస్ మెసెంజర్లు పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ గాయత్రి యజ్ఞంలో పాల్గొన్న జై వీర్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండలంలోని గాసిరాం తండాలో శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ గాయత్రి మహా యజ్ఞ పూజా కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు శనివారం గ్రామంలో హనుమాన్ స్వాములు ఏర్పాటు చేసిన యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని అన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గాలి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్ కంచర్ల విజయేందర్ రెడ్డి సూదిని జగదీశ్వర్ రెడ్డి బొమ్ము శ్రీనివాస్ యాదవ్ జాలచిన సత్తయ్య గణేష్ నాయక్ మేడి వెంకన్న కమతం జగదీశ్వర్ రెడ్డి హనుమాన్ స్వాములు పాల్గొన్నారు

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి గా వేముల శ్రీనివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోకి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ పద్మశాలి నేత వేముల శ్రీనివాస్ ను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి గా నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ గురు వారం ఉత్తర్వులు జారీచేశారు.ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వీర మోహన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.అతని నియామకానికి కృషి చేసిన తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.


# కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



విద్యార్థులకు అందించే ఆహారం ఆరోగ్యకరమైనదిగా ఉండాలి వంటకు ఉపయోగించే పదార్థాలు నాణ్యత పై రాజీ పడవద్దు విద్యార్థుల పట్ల ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు.ధర్మసాగర్ మండలం,ముప్పారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంట సరుకులు కూరగాయలను పరిశీలించి శుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.విద్యా బోధన,భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని భోజన నిర్వాహకులకు సూచించారు. అనంతరం తరగతి గదిలోని డిజిటల్ క్లాస్ బోర్డును పరిశీలించి విద్యార్థులకు సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని ప్రశ్నించారు.ప్రధానంగా పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు,టాయిలెట్లు,వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలన్నారు.పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు,నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని,మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ మంచినీరు అందించాలన్నారు.సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ విషయాల్లో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి 18వ మహా పడి పూజ



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అజీజ్ నగర్ వద్ద జై శ్రీరామ్ మహా పాదయాత్ర భాగంగా అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు మహా పాదయాత్రగా శబరిమల యాత్ర చేపట్టడంలో అల్లం శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ యాత్ర పూర్తయ్యాక హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా పడి పూజ నిర్వహించడం అయ్యప్ప భక్తుల మధ్య విశేష భక్తి భావాన్ని కలిగించింది. పూజా ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో,మారుమోగింది, భక్తుల సంఖ్య కూడా ప్రతిసంవత్సరం పెరుగుతూ కార్యక్రమం మరింత వైభవంగా జరుగుతోంది.ఈ కార్యక్రమంలో కూడల గణేష్ గురుస్వామి, గోనే వీరేందర్ రెడ్డి గురుస్వామి, బండారి శివకుమార్ గురుస్వామి తదితరులు పాల్గొని, అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదాలు తీసుకున్నారు. విశేష భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పడి పూజ, ఆధ్యాత్మిక సాధనకు మార్గదర్శకంగా, భక్తుల సమన్వయానికి ప్రతీకగా నిలుస్తోంది.అయ్యప్ప స్వామి భక్తులు ఈ మహా పాదయాత్రను, పడి పూజ కార్యక్రమాలను విశేషమైన భక్తితో సాగిస్తూ, తమ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని అంకితభావంతో కొనసాగిస్తున్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు.

జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):



మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (డిసెంబర్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

# వ్యవసాయ కార్మికులకు 12000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి

అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన,ధర్నా
ప్రజా గొంతుక నవంబర్ 30 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి






ములకలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో వ్యవసాయ కార్మికులకు జీవన భృతి కి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్వర్యంలో మాస్ లైన్ పార్టీ కార్యాలయం నుండి ములకలపల్లి మెయిన్ సెంటర్ గుండా తహాశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహచి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దార్ పుల్లారావు కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్,ములకలపల్లి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో ప్రతి వ్యవసాయ కార్మికుల సంవత్సరానుకి రూ 12000 ఇస్తామని చెప్పారని ప్రభుత్వం ఎర్పాటు చేసి సంవత్సరం కావస్తున్న ఇంత వరకు వ్యవసాయ కార్మికులకు ఎటువంటి సహాయం అందించలేదని అన్నారు.అదేవిధంగా 45 లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో గాని,2.91లక్షల కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో గాని నోరులేని వ్యవసాయ కేటాయింపులు లేవని,వ్యవసాయ ఉత్పత్తులకు కూలీల శ్రమనే మూలమైనప్పటికీ,మన పాలకులు వీరి జీవితాలను ఘోరమైన నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని,పాలకులు వారి రాజకీయ పార్టీలు తెస్తున్న సంక్షేమ పథకాలు గౌరవప్రదం లేని పథాకాలు మన వ్యవసాయ కూలీలను బిక్షగాలుగా చేస్తున్న పథాకాలుగా వున్నాయి అన్నారు.అందుకే వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25 న ములకలపల్లి లో,డిసెంబర్ 2 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు చేపట్టింది.ఈ కార్యక్రమాలలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమస్యల పరిష్కారానికి సహరించాలని కోరారుఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వరరావు,ఎర్రగొర్ల రామారావు,నకిరకంటి నాగేశ్వరరావు,పద్దం లక్ష్మణరావు,నూపా సరోజని,మిడియం నరేష్,కారం యర్రయ్య,కీసరి బాబురావు,పాయం రాజులు,మడివి సునీల్ తదితరులు పాల్గొన్నారు

# రైతుకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే: దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మహేశ్వరం నియోజకవర్గంలో రూ.69 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనబిఆర్ఎస్ హయాంలో ఒక్క గ్రూప్స్ 1 నోటిఫికేషన్ ఇవ్వలేదు: ఐటీ మంత్రిఫోర్త్, పార్మాసిటీలతో అపార ఉపాధి, ఉద్యోగ అవకాశాలు: కెఎల్ఆర్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 30 చిక్కిరి శ్రీకాంత్



ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన... సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు ఐటీ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.ఇవాళ మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కేఎల్ఆర్ ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేశారు.బడంగ్ పేట్ ఆర్ సి ఐ రోడ్ : ?32%ఎతీ%తుక్కుగూడలో: ?15.74 కోట్లునేదునూరు పి ఆర్ రోడ్డు : ? 17%ఎతీ%యుపిహెచ్ సి 3 ఆస్పత్రులు:ఒక్కో దావఖానాకు.. ?1.43కోట్లు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... పేదల సంక్షేమం, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు.ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని... దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అధికార యంత్రాంగం కొనుగోళ్లు చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు.పార్టీలకు అతీతంగా మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని కిచ్చెన్న తెలిపారు.కందుకూరు మండల ఫోర్త్ సిటీలో భవిష్యత్ అవసరాలను తగ్గట్టు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు.కొత్త పట్టణాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని కె.ఎల్.ఆర్ చెప్పారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.

# బిజెపి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ని కలిసిన భూ బాధిత రైతులు

ఫోర్త్ సిటీ రోడ్డు నిర్మాణం కొరకు తమ భూములు ఇవ్వబోమని తేల్చి చెప్పిన రైతులురైతులకు ఇష్టం లేకుండా ప్రభుత్వం ముందడుగు వేయకూడదు – శ్రీరాములు అందెలరైతులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుంది – శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 30 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని ఫ్యూచర్ సిటీ కొరకు వేయబోతున్నటువంటి 300 ఫీట్ల రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులు ఈరోజు బిజెపి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ని నియోజకవర్గ కార్యాలయంలో కలిసి వారి ఆవేదన తెలిపారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులు శ్రీరాములుతో మాట్లాడుతూ తమ భూములు ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఇవ్వబోమని దాదాపుగా 1900 కుటుంబాలు తమ భూమిని కోల్పోతున్నారని అందులో అందరూ కూడా చిన్న సన్న కారు రైతులని పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడే కుటుంబాలని, ఇట్టి రోడ్డు కోసం తమ భూములు ప్రభుత్వానికి ఇచ్చినట్లయితే తామంతా రోడ్డున పడతామని, తమ భూమి కోసం ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా నిలబడాలని శ్రీరాములుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పూర్తిగా రైతుల పక్షాన అండగా ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇష్టం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయకూడదని తెలిపారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడొద్దు అని త్వరలోనే రంగారెడ్డి జిల్లా ముద్దుబిడ్డ లికేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని, లిచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసి ఇట్టి విషయంపై చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని, అలాగే జాతీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ కి కూడా మీ యొక్క ఆవేదన తెలియజేస్తామని, ఇట్టి విషయం పైన తాను ఎంతవరకైనా రైతుల పక్షాన పోరాడుతానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదారి జంగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 300 అంగన్వాడీలకు ఒకే వాష్ రూమ్

బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు దొడ్డి శ్రీనివాస్, సదుపాయాల కొరతపై నిరసనకు బీఎస్పీ హెచ్చరిక
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





షాద్ నగర్ నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్ర,చర్చనీయాంశమయ్యాయి. ఫరూక్‌నగర్ మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జన కళ్యాణ్ దివాస్ పర్యటన సందర్భంగా, అంగన్వాడీ సమావేశాలు చెట్ల కింద నేలపై నిర్వహించాల్సిన పరిస్థితిని బీఎస్పీ నాయకులు గమనించారు.సుమారు 300-400 మంది అంగన్వాడీ టీచర్లు సమావేశాలకు హాజరుకావడం జరుగుతుందని, కానీ కనీసం ఒకే వాష్‌రూమ్‌తో సరిపెట్టాల్సి వస్తోందని కార్యకర్తలు తమ బాధను వ్యక్తం చేశారు. పైగా, సమావేశాలకు తగిన షెల్టర్ లేకపోవడం, ప్రాథమిక సదుపాయాల కొరత తమ పనిని మరింత కష్టతరం చేస్తోందని వాపోయారు.బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందరికీ హక్కుగా గుర్తించిన కనీస సదుపాయాలను అందించడంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం, టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. సంబంధిత జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ కార్యకర్తలకు తగిన సౌకర్యాలు కల్పించకపోతే, బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు దొడ్డి శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో షాద్ నగర్ అసెంబ్లీ కోశాధికారి గాదెపాక మోజస్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేరేటి రాజు, ఫరూక్‌నగర్ ఉపాధ్యక్షుడు కోస్గి రాజు, సీనియర్ నాయకులు గుండేటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# దండెం నర్సిరెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

వలిగొండ నవంబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండమండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు టేకుల సోమారం గ్రామానికి చెందిన దండం నర్సిరెడ్డి మరణించారు వారి మృతదేహంపై సిపిఎం జెండాను కప్పి మౌనం పాటించి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ చిన్నతనంలో పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై కందాల రంగారెడ్డి నాయకత్వంలో టేకుల సోమారం,పహిల్వాన్ పురం రెడ్ల రేపాక ఏదుళ్ళగూడెం పొద్దుటూరు లాంటి అనేక గ్రామాల్లో పేదలకు భూములు పంచాలని గీత కార్మికులకు తాడిచెట్లు ఇవ్వాలని దొరలు భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలు నశించాలని అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొని తన జీవిత చివరి వరకు సిపిఎం పార్టీ జెండాను వదలకుండా పనిచేసిన గొప్ప వ్యక్తి దండం నర్సిరెడ్డి ని వారి యొక్క స్పూర్తిని ఆదర్శాన్ని తీసుకొని భవిష్యత్తులో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,వాకిటి వెంకటరెడ్డి,సిపిఎం సీనియర్ నాయకులు రేకల లక్ష్మీనారాయణ చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి,సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,టేకుల సోమారం సిపిఎం శాఖ కార్యదర్శి చేగూరి నగేష్ నాయకులు రేపాక ముత్యాలు,బందారపు ధనంజయ, పలుసం లింగం,ఉంద్రాటి పాపయ్య,కొమ్ము స్వామి,ఏటెల్లి నరసింహ,గుమ్మడి యాదిరెడ్డి,వనగంటి చంద్రయ్య,బందారపు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌విజయవంతం

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 30



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం శనివారం తెలంగాణ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలో విద్యా సంస్థల బందు విజయవంతం చేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఇస్మాయిల్ తెలిపారు ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విద్యార్థులు కడుపునిండా అన్నం తింటేనే ఆరోగ్యంగా ఉండి చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో ముందుకు వెళ్తారు అలాంటిది నేటి ప్రభుత్వం విద్యార్థులకు భోజనం కల్తీ చేయడం చాలా బాధాకరం అన్నారు ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యానికి గురైన విద్యార్థులను ప్రభుత్వమే ఆదుకోవాలని అలాగే మొన్న చనిపోయిన విద్యార్థినీ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం అయితే ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాయంపేట మండల కమిటీ సభ్యులు విగ్నేష్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ సర్కార్

కస్తూర్బా గాంధీ పాఠశాల/కళాశాల ను తనిఖీ చేసిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి
ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 30 చిక్కిరి. శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం కొత్తగూడ కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్థితిగతులను పరిశీలించి విద్యార్థులతో మాటామంతి నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు అందజేస్తున్న భోజనం నాణ్యత పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా టాయిలెట్లు ఇతర పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని అధికారులను ఆదేశించారు విద్యార్థులారా మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేను నీకు అండగా ఉంటా ఎప్పుడైనా నాకు ఫోన్ చేయండి అంటూ తన వ్యక్తిగత ఫోన్ నెంబర్ ని విద్యార్థులకు అందజేశారు.సదుపాయాల గురించి అడిగి మరి తెలుసుకున్నారు భోజనశాల అందులో వంట సామాగ్రి అందజేస్తున్న అన్నం మరియు కూరగాయలు బియ్యాన్ని మరియు ఇతర సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ఏ బి వి పి నూతన నగర కార్యవర్గం ఎన్నిక.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్




ఏ బి వి పి సుల్తానాబాద్ నగర శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ కన్వీనర నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. సుల్తానాబాద్ నూతన నగర కార్యదర్శిగా మెరుగు సిద్ధార్థ, నగర ఉపాధ్యక్షులు, అజయ్, హరీష్, అరవింద్, సంజయ్, గణేష్, నగర సంయుక్త కార్యదర్శిలు నవదీప్, సిద్ధార్థ, శ్రీనివాస్, హర్షవర్ధన్, వేణు,నగర హాస్టల్స్ ఇంచార్జ్ రామ్ చరణ్,సోషల్ మీడియా ఇంచార్జ్ వెంకటేష్, ఖేల్ కన్వీనర్ ఆశిష్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ సందీప్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ అభిరామ్ ,కార్యవర్గ సభ్యులు గా విష్ణువర్ధన్, రిత్విక్, వరుణ్, హరీష్, కౌశిక్, చరణ్, సాయి చరణ్, కార్తీక్ లు గా నియమించారు. అనంతరం నగర కార్యదర్శి మెరుగు సిద్ధార్థ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలియజేశాడు. నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, నాయకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం లో మెను చార్జీలు పెంచాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి
ఎస్ఎఫ్ఐ మండల నాయకులు డిమాండ్ప్రజా గొంతుక నవంబర్ 30 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి







ములకలపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి మెను చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కీసర్ స్వాతి,పుష్పాల చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వ పాఠశాలల బంద్ లో భాగంగా శనివారం మండల పరిధిలోని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ములకలపల్లి,పూసుగూడెం,జగన్నాధపురం,మాధరం,మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతి,చరణ్ లు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రభుత్వ గురుకులు,కేజీబీవీ,ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు పిట్టలా రాలిపోతుంటే ప్రభుత్వానికి కనికరం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. నాణ్యత లేని భోజనం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్న అధికారులు చూసి చూడనట్లు గా వ్యవహరించడం సరైంది కాదని పాఠశాలలలో పౌష్టికాహారం ప్రభుత్వం అందించకపోవడంతో విద్యార్థులకు రక్తహీనత లోపం ఏర్పడుతుందని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న నేటికీ రాష్ట్రంలో ముఖ్యమైన శాఖ విద్యాశాఖ అటువంటి విద్యాశాఖకు నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సరైంది కాదని వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యాశాఖ పై రివ్యూ జరిపి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు నిధులు కేటాయించి ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎడల భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్కే సోహిల్,కారం గౌతమ్,వెలకం నందిని,సంజయ్,నరాటి అభి,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు

రైతు పండగ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీట వేసిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వాడి కృష్ణారావు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని ఐలాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దేశంలో ఎక్కడా కూడా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్క రూపాయి రుణమాఫీ చేశారా అని నిలదీశారు బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకు పెద్ద మొత్తంలో వేలాది కోట్ల రుణాలు మాఫీ చేస్తుందని కానీ రైతులను పట్టించుకోదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం రైతులు పేదల పక్షపాతి అని జవ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగ మణి తో పాటు ఏఈఓలు శ్రీహరి,సమీనా యాస్మిన్, నరేష్, రాఘవేంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క సుధీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాపురెడ్డి, అమరేందర్, పల్లపు రాజు, జక్కుల రాజం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శసిందర్ రెడ్డి, సాయి రెడ్డి, కరి పెల్లి అజయ్ రెడ్డి, ముక్కెర రాజేష్, గడ్డం హన్మక్క, పన్నాల లింగారెడ్డి, ఏలేటి జలపతి రెడ్డి, సుమన్ మరుపాక, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, కొత్తపల్లి రంజిత్ రెడ్డి, కుర్మా తిరుపతి, నేమూరి భూమయ్య,కల్లూరు రసూల్, లింబాద్రి నరేష్,జనార్దన్, తెడ్డు విజయ్, పెండెం రమేష్, ముహమ్మద్ నసీర్, మ్యాదరి లక్ష్మణ్, సైదు గంగాధర్, స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# విద్యార్థినితో తప్పుగా ప్రవర్తించిన కెమిస్ట్రీ లెక్చరర్

శేరిలింగంపల్లి ప్రతినిధి నవంబర్ 30 (ప్రజా గొంతుక): :



శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో విద్యార్థులపై వేధింపులు, విద్యార్థుల మరణాలు శర మామూలుగా మారాయి. మొన్నటికి మొన్న మియాపూర్ కల్వరి టెంపుల్ మెయిన్ క్యాంపస్ లో ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా తాజాగా మదీనాగూడ శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి బాధిత విద్యార్థిని, వారి తల్లిదండ్రులు, స్టూడెంట్స్ యూనియన్స్ తెలిపిన వివరాల ప్రకారం.. మదీనాగూడా శ్రీ చైతన్య కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్ గా పనిచేస్తున్న హరీష్ విద్యార్థినిల పట్ల గత కొంతకాలంగా క్లాస్ రూమ్ లో, ఒంటరిగా గదికి పిలిచి అసభ్యంగా ప్రవర్తిస్తూ వారికి మెసేజ్ లు చేస్తున్నాడు. మీకు నాపై ఎలాంటి ఫీలింగ్స్ ఉన్నాయి. ఎప్పుడు కలుద్దాం, ఎక్కడ కలుద్దాం అంటూ మెసేజ్ లు చేయడమే కాకుండా ఒంటరిగా కనిపించిన అమ్మాయిలను ఎక్కడ పడితే అక్కడ తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని పలువురు విద్యార్థినిలు తెలిపారు. అంతేకాకుండా నేను చాట్ చేసిన విషయాలు, ఇంకేమైన బయటకు వస్తే యాసిడ్ పోసి చంపుతానని బెదిరించాడని, ఆ విషయం బయటకు చెప్పకుండా కాలేజీ డీన్ నాగరాజు, ప్రిన్సిపాల్ ప్రభులు విద్యార్థులతో మాట్లాడి ఆ విషయం తల్లిదండ్రులకు చెప్పకుండా బెదిరించారని, లేదంటే మీకు జీవితమే లేకుండా చేస్తామని బెదిరించారని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తల్లితండ్రులు కంప్లైంట్ చేసిన కాలేజీ యాజమాన్యం పట్టించుకోలేదని విద్యార్థి సంఘాలు ఆరోపించారు. లెక్చరర్ ను కాపాడేందుకు కాలేజీ యాజమాన్యం యత్నిస్తోందని, మాకేం సంబంధం లేదని కాలేజీ యాజమాన్యం ఎలా చెబుతారని మండిపడ్డారు. కెమిస్ట్రీ లెక్చరర్ హరీష్ ను విద్యార్థుల ముందుకు తీసుకువచ్చే వరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థులు ఫిర్యాదు చేసినా లెక్చరర్ పై యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే కాలేజీ యాజమాన్యం అతనికి వకాల్తా పలుకుతున్నట్లేనని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు లెక్చరర్ పై కేసు పెట్టేందుకు సిద్ధమయ్యారు. కాలేజీ ఎదుట విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న మియాపూర్ ఎస్సై కోన వెంకట్ కాలేజీ వద్దకు చేరుకుని బాధిత విద్యార్థులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు.

# రైతు పక్షపాతి రేవంత్ సర్కార్..

రైతు పండుగ మహాసభకు కుల్కచర్ల నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ రైతు పండుగ మహాసభకు కుల్కచర్ల నుంచి భారీగా కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి,సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రైతు పండుగ మహాసభను పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చెయ్యాలనె సంకల్పంతో రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిటుబాటు ధర లేక బోనస్ ఇవ్వకుండా కెసిఆర్ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పదివేల రూపాయల నష్టపరిహారం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,రైతులు,మహిళలు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్







అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను చౌటుప్పల్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్-మంజుల దంపతులు మరియు శైలేందర్ చారి-హేమరాణి, పార్షి ప్రవీణ్-నిఖిత దంపతులు నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ హిందూ మతంలోని కులలకు అతీతంగా అయ్యప్ప మాల మాలవేసి సమిష్టిగా గురుస్వాముల ఆజ్ఞతో ప్రతినిత్యం దైవ సేవలో నిమగ్నమైన అయ్యప్ప స్వాములు ఉండడం సంతోషదాయకం ప్రతి ఒక్కరు హిందూ మత అభివృద్ధికి కృషి చేయాలి ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడిచి అయ్యప్ప మాల వేసుకున్న స్వాములను ఆదర్శంగా తీసుకొని భక్తి మార్గంలో నడవాలని చెడు అలవాట్లు ఉంటే మానుకోవాలి అని కోరుకున్నారు మాకు మా కుటుంబానికి మరియు ఈ ప్రాంత ప్రజలపై స్వామివారీ అనుగ్రహం ఎల్లప్పుడు ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి మరియు గురు స్వాములు తూర్పాటి శంకర్ చింతల సాయిలు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు సుక్క సుదర్శన్ పెద్దగొని రమేష్ గౌడ్ తిరందాసు జగన్నాథం కుంటల శశికాంత్ బోరెం రాజశేఖర్ రెడ్డి ఉప్పగుల నాగరాజు తూర్పాటి వెంకటేష్ బోరెం దయాకర్ రెడ్డి కొండూరు సత్తయ్య ఎరుకలి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలనకు అవగాహన సదస్సులు నిర్వహించాలి..

జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్...
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.కోరుట్ల మండలం ఏరియా ఆసుపత్రి లో క్షయ విజేతలకు టీబి అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలపై వివరించారు.. గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కోలుకున్న టీబీ ఛాంపియన్స్(క్షయ విజేత)లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో డిపి పిఎం కట్ట హరీష్, ,టీబీ సూపర్వైజర్ ఇమ్రాన్, ఆంజనేయులు,మల్లికార్జున్ టీబీ అలర్ట్ ఇండియా జిల్లా బాధ్యులు దాసరి అనిల్ ,శ్రీనివాస్ తదితరులున్నారు..

## గుడుంబా స్తావరాలపై దాడులు ముగ్గురు అరెస్ట్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 30



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించారు గ్రామంలో గుడుంబా తయారు చేసి అమ్ముతున్న కడెం రాజమ్మ, ఒంటేరు కొమరమ్మ, వారి వద్ద నుండి దుస్సా నాగరాజు ఆటోలో తరలిస్తున్న గుడుంబా స్వాధీనం చేసుకొని, ముగ్గురిని అరెస్టు చేసి తన ఆటోను స్వాధీనం చేసుకున్నారు రూట్ వాచ్ లో ఎస్సై జ్యోతి ,ఎస్ఐ సులోచన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనచారి, కానిస్టేబుల్స్ విజయకుమార్, అఖిల్ కుమార్, పాల్గొన్నారు

# శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయంలో

కార్తీక మాస శివరాత్రి సందర్భంగా ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలోఘనంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్30) సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్తీక మాస శివరాత్రిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయంలో శుక్రవారం రాత్రి ఆలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కనుల పండువగా నిర్వహించినట్లు తెలిపారు. నెల రోజులుగా కార్తీక మాసం సందర్భంగా శివుని ఆశీస్సులు లభించాలని అభిషేకాలు, దీపారాధనలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై నిర్వహించారని చెప్పారు. ఈ కార్తీకమాసం భక్తులకు ఎంతో శుభప్రదమైందని ఈ కళ్యాణ మహోత్సవంలో శివపార్వతుల విశిష్టతను తెలియజేసినట్లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో స్థానిక 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ఈవో లక్ష్మణరావు, అర్చకులు వినోద్ శర్మ, , సాగర శర్మ, సునీల్ శర్మ , సాయిబాబా శర్మ, విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, తదితరులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.

## హెచ్ఐవీ పట్ల అందరికీ అవగాహన కల్పించాలి

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత రాణి
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




ప్రజలు, హెచ్ఐవి,ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలని, హెచ్ఐవీ పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి వైద్య సిబ్బందికి సూచించారు. డిసెంబర్ 01 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను పురస్కరించుకొని గోడపత్రికలు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి అనేది హ్యూమన్ ఇమ్యూనో డెఫీషియన్సీ వైరస్ (మానవుని శరీరం రోగనిరోధక శక్తిని క్షీణింప చేయునది) ద్వారా వస్తుందని,వాడిని సిరంజీలు తిరిగి వాడినా, హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారి బ్లడ్ ఇతరులకు ఎక్కించినప్పుడు, పాజిటివ్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు ఇది సంక్రమిస్తుందన్నారు.ఇందుకు నివారణ ఒక్కటే మార్గం అని, అలాగే హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులతో తిరిగినా,కలిసి భోజనం చేసినా కరచాలనం చేసినా,వారి వాడిని వస్తువులు మనం తాకినా హెచ్ఐవీ రాదని, హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వ్యక్తులు ఏఆర్ టి సెంటర్ ద్వారా ఉచిత ముందులతో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ జీవితాంతం జీవించే వచ్చని తెలిపారు.2030 నాటికి హెచ్ఐవీ లేని సమాజం స్థానే మన అందరి లక్ష్యమని విధంగా ప్రజలందరికీ అవగాహన కల్పించి సమాజం ఆరోగ్యానికి తోడ్పడాలని తెలిపారు.హెచ్ఐవీ బాధితులను అందరితో సమానంగా చూడాలని సూచించారు.ఈ నెల 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,ఐసిటిసి సిబ్బంది, ఎస్ ఎస్ కె సిబ్బంది, వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ట్రేని ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

## అభిషేక్ లక్ష్మి కిరాణం షాప్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మిగౌడ్



ప్రజాగొంతుక/ కేసముద్రం/ నవంబర్/ 30

కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో వేల్పుల మరియ- యాకయ్య దంపతులలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభిషేక్ లక్ష్మి కిరాణం నూతన షాపును సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు.సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సమ్మె గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,లి ఎర్రం శెట్టి అశోక్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కే జానీ, వెలుగొండ కరుణాకర్, బత్తుల నరేష్,బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి,భద్రయ్య, ఎండి సైదులు,గంధం వెంకన్న,గంధసిరి యాదగిరి,వేల్పుగొండ అశోక్,వేముల నవీన్, లాజరు,గుర్రాల భద్రయ్య,గంధం సంతోష్,శ్రీనివాస్, సురేష్,యాకయ్య, కంచకట్టయ్య,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన లపురస్కరించుకొని చెద్దర్లు స్వీట్స్ పంపిణీ..



పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.
ప్రజా గొంతుక/ కేసముద్రం/ నవంబర్/ 30

కేసముద్రం మండల కేంద్రంలో చైతన్య నగర్ కాలనీలో వృద్ధులకు మహిళలకు బని శెట్టి లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు మహిళలకు యాచకులకు దుప్పట్లు శనివారం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం పీపుల్స్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరగగా నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ లు మాట్లాడుతూ పుట్టినరోజు పెళ్లిరోజు లు ఇలా నిరుపేదలకు తమకు తోచిన దాంట్లో కొంచెం సహాయం చేయడం ఆశీర్వాదకరంగా ఉంటుందని దేవుని దయ ప్రజల దీవెన కూడా ఉంటాయని అన్నారు నేటి యువత కేకులు కట్ చేసి దుర్వేసనలకు పాల్పడుతూ డబ్బులు ఖర్చు పెడుతూ తమ జీవితాలను ,డబ్బును, వృధా చేస్తున్నాయని చెడిపోతున్నారని, నేటి యువత రేపటి భారతదేశ దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలు అని అన్నారు ప్రతి ఒక్కరు తోచిన దాంట్లో నిరుపేదలకు తోటి వారికి సహాయం అందించాలని అన్నారు మా కుమారుడు బనిశెట్టి లోకేష్ జన్మదిన ని ఇలా మీ మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉంద ని ప్రజల దయ దేవుని దీవెన నాకు ఉంటే ప్రపంచమంతా సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాస్టర్ వల్లందాస్ సుధాకర్ ఆగే సతీష్ తదితరులు పాల్గొన్నారు

# సెంట్ మేరీ బితాని కాన్వెంట్ విద్యాలయాల హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం

ప్రజాగొంతుక న్యూస్ నవంబర్ 30, నాగారం.

మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపల్ పరిధిలో సెంట్ మేరీ బితాని కాన్వెంట్ విద్యాలయాలో సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం భాగంగాను చిన్న తరగతుల నుంచి పెద్ద తరగతుల వరకు పలు రకాల ఎలక్ట్రానిక్ పరికరాలు, అలాగే వివిధ రకాల చారిత్రాత్మిక రూపకళతో తయారు చేయబడిన పరికరాలతో ప్రాజెక్టులను తయారుచేసి తరగతి గదులలో ఎగ్జిబిషన్ మాదిరిగా అమర్చారు. ఈ సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టును సందర్శించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ విచ్చేసి ప్రదర్శన విషయం సంతోషం వ్యక్తం చేశారు. ఈ యొక్క సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, స్కూల్ సిబ్బంది, తరగతి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు




# శ్రీ ఆత్మారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా కొలువై ఉన్న శ్రీ ఆత్మారామచంద్రస్వామి వారికి కార్తీక మసం ఆఖరి శనివారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామివారికి పదకొండు రకాల పళ్ళరసాల తో మరియు పాలు,పంచదార,గంధం,తేనె వివిధ రకాల పువ్వులతో శ్రీ కొంపల్లి సత్యనారాయణ మూర్తి వేద మంత్రోత్సరణాల మధ్య మహిళా భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకాలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నూతన పట్టువస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి దూప,దీప,నైవేద్యాలతో పూజలు నిర్వహించి,ఆలయప్రాంగణంలో రామ నామ సంకీర్తనలతో మారు మ్రోగేలాగా భజనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరయ్య రెడ్డి దుర్గ దంపతులుతో పాటు రుక్మిణి,లావణ్య,సంధ్య,శారద, మణి, రవ లి,యశోద, తదితర మహిళా భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంపీడీవో, ఎంఈఓ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించా లని ఎంఈవో వెంకట్, ఎంపీడీవో మహేష్ బాబు అన్నారు. మండల కేం ద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల దొంగ ఎంకేపల్లిలో శనివారం వారు ఆకస్మి కంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు మెనూ ప్రకారం క్వాలిటీతో కూడిన మధ్యాహ్న భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలుకి, మధ్యాహ్న భోజన నిర్వహకులకు సూచించారు. మధ్యాహ్న భోజన విషయంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. అనంతరం రైస్ బ్యాగు లను పరిశీలించి వారు బియ్యం నాణ్యతను మరియు పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్, విలేజ్ సెక్రటరీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్ లో అస్తవ్యస్తంగా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణం పనులు



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి నిర్మాణం పనులు ఎలాంటి ప్రణాళికలు లేకుండా ఇష్టానుసారంగా అనేక వంకలుగా నిర్మాణం చేస్తున్నారు అంతేకాకుండా సర్వీస్ రోడ్డు వెడల్పు గతంలో ఉన్న దానికంటే చాలా తక్కువ వెడల్పుతో కొన్నిచోట్ల రెండు వాహనాలు పోతూ మరికొన్ని చోట్ల ఒక వాహనం కూడా పోకుండా ఇరుకు గా నిర్మాణం చేస్తున్నారు సర్వీస్ రోడ్ లో ఉన్న వ్యాపారస్తుల ప్రలోభాలకు లొంగి డ్రైనేజీ నిర్మాణం అనేక వంక వంకలుగా చేస్తున్నారు. ఇట్టి ప్రణాళిక లేని నిర్మాణం వల్ల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది అంతేకాకుండా వాహన దారులకు ఇబ్బంది కలిగి భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు ఎదురు కోవలసి వస్తుంది కావున తక్షణమే ఇట్టి పనులను పరిశీలన చేసి డిపిఆర్ కు అనుగుణంగా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. అభివృద్ధికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ దూడల బిక్షం గౌడ్ రమణగోని శంకర్ పోలోజు శ్రీధర్ బాబు పి శ్రీను రెడ్డి కడారి ఐలయ్య ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ ఆలే చిరంజీవి ఎల్లంకి పాండుగౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ సిహెచ్ మల్లేష్ యాదవ్ దాసోజు బిక్షమాచారి కానుగు వెంకటేశం కె దుర్గయ్య ఉబ్బు బుచ్చయ్య బత్తుల రాజశేఖర్ శివప్రసాద్ గోషిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి నవంబర్ 30 (ప్రజా గొంతుక):

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన శ్రీ సాయి కార్తీక్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా 1,00,000/-లక్ష రూపాయల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్భంగా శనివారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆయన నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి లబ్ధిదారునికి రూ. 1 లక్ష రూపాయల చెక్కును అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ రావు, ప్రసాద్ ,పోతుల రాజేందర్ , సత్యనారాయణ, వెంకటేష్ యాదవ్, చాట్ల రవి, మహేందర్ రెడ్డి, కోట శ్రీనివాస్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనవిజయోత్సవ కళాయాత్ర



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం,లక్ష్మి నగరం, నర్సాయపురం, ములకపాడు సెంటర్ లలో ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను ఎంపీడీవో ఈదయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. డిశంబర్ 7 నాటికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళాయాత్ర ద్వారా ప్రజలకు వివిధ కళారూపాల ద్వారా తెలియజేస్తున్నారు.మహిళల కు ఉచిత బస్సు,500 వందలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణి, రైతు రుణమాఫీ, మెస్ ఛార్జిల పెంపు, రైతు భరోసా,ఉచిత కరెంటు, వేల ఉద్యోగాలు తదితర అంశాల మీద కళా సారథి పై కళాకారులు అద్భుతమైన పాటలు పాడి వినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్బులు, పార్టీ పెద్దలు కెల్లా. శేఖర్, గెడ్డం. బాలాజీ, లంక. ప్రసాద్, కోడి. చంటి, %ం%. అప్పలరెడ్డి, వర్షచినరావు,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల టీమ్ లీడర్ కాంపల్లి బాలు,అలవాలా కృపానందం, గురవయ్య, షేక్ ముసా, స్నేహ, కౌసర్, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామిడి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కోసం మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో కలిసి చౌటుప్పల్ ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. సామిడి రాఘవరెడ్డి మాట్లడుతూ చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేయాలని నిర్ణయించామని ఇందు కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, భవన నిర్మాణానికి సంబంధించి మండల కేంద్రంలో పాత అంగడి ప్రాంతంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా స్థలం అందుబాటులో ఉన్నందున ప్రెస్ క్లబ్ కోసం అక్కడ 500 గజాల స్థలం ప్రతిపాదించడం జరిగింది.కావున ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించాలని ఆర్డీవోను కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి.శ్రీశైలం (నమస్తే తెలంగాణ),లింగస్వామి (ఈనాడు), ఎం హనుమంత్ రెడ్డి (సాక్షి),రాములు (ఆంధ్రజ్యోతి)పి నరసింహ (ఆంధ్రజ్యోతి) సందీప్ కుమార్ (క్యూ న్యూస్) కే శ్రీనివాస్ (జనపక్షం) టి మల్లేష్ (నవ తెలంగాణ)తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన భోజనం అందించండి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ విద్యాసంస్థల బందును నిర్వహించడం జరిగింది ఈ బంద్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల మండల అధ్యక్షులు రాజు పెరియార్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఈ కాలంలో ప్రభుత్వం పాఠశాలల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. విద్యార్థులు హాస్పిటల్ ఫాలో అవుతున్నారు మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇవ్వకపోవడం వంట కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం వలన నాణ్యమైన భోజనం ఇవ్వడం లేదని అన్నారు అదేవిధంగా పెంచాలని డిమాండ్ చేశారు అందువల్లనే ఫుడ్ పాయిజన్ అయి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి అని విమర్శించారు పైన డిమాండ్ల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులను బందును విజయవంతంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ చౌటుప్పల్ ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాష్ శ్రావణ్ మండల నాయకులు రుద్రం మధు అభి నందు పగడాల శశి ఎస్బి మోహిత్ ఎం నరసింహ ఎన్ రామ్ కే సతీష్ ఎం లింగస్వామి బి సందీప్ సాగర్ అజేందర్ పి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో విజయవంతమైన బంద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ కు పిడిఎస్యు-యు ఎస్ ఎఫ్ ఐ ఏఐఎస్ఎఫ్ ల రాష్ట్ర కార్యవర్గాలు పిలుపునివ్వటం జరిగింది.పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో పి డి ఎస్ యు అధ్వర్యంలో బంద్ విజయవంతం చేయటం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జే.గణేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ఆ సంబరాల ఏర్పాట్ల మీద ఉన్న పాలకులు, ప్రభుత్వ అధికారులు విద్యారంగానికి మాత్రం మంత్రిని కేటాయించలేకపోవడం విచారకరం.గత ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విమానాలను నేటి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది.పేద విద్యార్థులు ఉన్నత విద్య కోసం కుటుంబాలకు దూరంగా వసతిగృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న వారికి సన్న బియ్యం తో భోజనం అందించాలని డిమాండ్ చేస్తుంటే,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విషా అహార సంఘటనలు విద్యార్థులను గురుకులాలలో భయభ్రాంతుల మధ్య జీవించేలా చేస్తున్నాయి.గురుకులాలు ఏర్పడిన నాటి నుండి నేటికీ అద్దె భవనాల్లో నిర్వహిస్తూ సరైన తరగతి గదులు,వసతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అవి చాలావనట్టు నేడు వరసగా విషాహారాలతో మానసిక ఇబ్బంది కూడా గురవుతున్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పక్కా భవనాలు లేక త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## చదువుతోనే సామాజిక ప్రగతి




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 30/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(చుంచుపల్లి) ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగి విజయం సాధించాలంటే మెరుగైన విద్యా అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం రుద్రంపూర్ గవర్నమెంట్ హై స్కూల్ లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. విద్యా ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని చదువుతోనే సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. అసమానతలను విడనాడి అన్ని వర్గాల వారికి విద్యా, ఉద్యోగ, తదితర రంగాలలో మెరుగైన అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల నుండి చెకుముకి మరియు ఇతర అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ సందర్భంగా న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పాఠశాల హెడ్ మాస్టర్ బాలాజీ , టూ టౌన్ ఎస్ఐ షాహినా, అసిస్టెంట్ కౌన్సిల్స్ నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ న్యాయవాది మెండు రాజమల్లు ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని సన్మానించిన బిజెపి నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 30 :



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్ర పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుకర్ రెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. శివంపేట సేక బాధ్యతలు స్వీకరించిన మధుకర్ రెడ్డిని మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పెద్దపులి రవి, నాయకులు కొండలరావు,అంజి, బొంది శ్రీనివాస్, సుదర్శన్, వినోద్, భాస్కర్,అనిల్, శివ పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం....

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రభుత్వ పాఠశాలల బంధు నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం మాట్లాడుతూ,, రాష్ట్రంలో ఈ మధ్యకాలం నుండి ప్రభుత్వ పాఠశాలలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగు చూస్తున్నాయని వారు అన్నారు. విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారు అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్నారని అన్నారు మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇవ్వలేకపోవడం వల్ల వంట కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం వలన నాణ్యమైన భోజనం ఇవ్వడం లేదు దీనివల్లనే విద్యార్థిని విద్యార్థులు అందరికీ ఫుడ్ పాయిజన్ లాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని వారు మండిపడ్డారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద విద్యార్థుల పైన చిన్న చూపు వీడి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనటువంటి మెరుగైనటువంటి భోజన సదుపాయాన్ని అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో అనేకమైన ఉద్యమ కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్నాకొండ అదిత్య,అరవింద్,అభి,వంశీ,సాయి,ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తారణకొండ సాయిరాం మరియు నాయకులు శ్రీవర్ధన్ ,రాజ్ కుమార్,సంతోష్, శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్లలో ఉచిత వైద్య శిబిరం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 30:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టుముక్కల గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. లైన్స్ క్లబ్ బాలనగర్ జోన్ చైర్మన్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించారు.150 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ మహేష్, బిక్షపతి, నర్సింలు, ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భోజనవంటలనుపరిశీలించిన చైర్మన్ సుమలత...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూరు,ఎ.ఎ. పీ.సి. చైర్మన్ మాటూరి సుమలత,సభ్యులు ఐరెడ్డి శారద,దురిచేటి రజిత, కలిసి శనివారం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకము వంటలను పరిశీలించి అలాగే వంటలలో వాడే సరుకులను,సామాగ్రిని నిశితంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారని పాఠశాల%ఎ%ప్రధానోపాధ్యాయులు నిట్టూరి ఏసుదాసు ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ ఖాజగూడలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట

శేరిలింగంపల్లి ప్రతినిధి నవంబర్ 30 (ప్రజా గొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఖజాగూడలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి ఖాజాగూడ కాలనీ వాసులు తీసుకొని రాగా వారు తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జిహెచ్ఎంసి జలమండలి అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు.వెంటనే నూతనంగా భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులను సీసీ రోడ్డులు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేయడం నా ధ్యేయం" అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేంద్ర రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత,రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు, కృష్ణ యాదవ్, సంజీవ,శేఖర్, దుర్గ రామ్, సీనియర్ నాయకురాలు భారతి భాయి,నిర్మల, ఇందిరా,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, సూపర్వైజర్ పవన్,మహేష్ రెడ్డి,స్థానిక నేతలు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్త సమాచారం మీ చేతుల్లోనే !

సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్
ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 30 /సింగరేణి భవన్



సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శనివారం సింగరేణి భవన్ లో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) మరియు లింక్డ్ఇన్ లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యంగా రక్షణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమాలకు మరింత ప్రచారం మరియు వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్ లు రూపొందించి విడుదల చేస్తున్నామన్నారు. వీటిని గనుల్లో, కార్యాలయాల్లో, వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు, స్థానికులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అనుసరించాలని తద్వారా సింగరేణి గురించి తాజా సమాచారాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అండ్ పి మరియు పర్సనల్ శ్రీ జి.వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం (సి.డి.ఎన్) శ్రీ ఎస్. డి.సుభానీ పాల్గొన్నారు.

# చిన్న నీటి వనరులను పటిష్టం చేయడానికి సమగ్ర ప్రణాళిక

/ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్ట పరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలుపెట్టాలని మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భూమి మీదనే అత్యధిక ఫ్లోరైడ్ రక్కసివున్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం, ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్ళించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు.నియోజకవర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసు కట్టు చెరువులకు నీరు వచ్చే ఫీడర్ ఛానల్ లను పటిష్టం చేయడంతో పాటు ఆయా చెరువులలో పేరుకుపోయిన పూడికను తీయడం, కట్టలను పటిష్టం చేయడం లాంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరడం జరిగింది.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన

శేరిలింగంపల్లి ప్రతినిధి నవంబర్ 30 (ప్రజా గొంతుక):





ప్రపంచ ఎయిడ్స్ డే ని పురస్కరించుకొని చందానగర్ లోని లేపాక్షి జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన .ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఎయిడ్స్ ప్రాజెక్టు విశ్రాంత ప్రాజెక్టు ఆఫీసరు గురుప్రకాష్. విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికిస్తున్న వ్యాధుల్లో హెచ్ ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఒకటని, ఈ వ్యాధి బారిన పడి ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి వేలాది మంది మృతి చెందుతున్నారని అన్నారు. హెచ్ఐవి సోకిన 10, 15 సంవత్సరాల తర్వాత ఎయిడ్స్ గా రూపాంతరం చెందే వీలవతుందన్నారు. హెచ్ఐవి సోకిన వెంటనే శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గి, క్రమేణా ఎయిడ్స్ గా మారి, ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. తరచూ జ్వరం రావటం, నోటి పూత, చర్మ వ్యాధులు రావటం, నీరసంగా ఉండటం, నీళ్ల వీరోచనాలు అవటం, ఆకలి తగ్గటం, అలసట, గ్రంథుల వాపు, బరువు తగ్గటం లాంటివి ఏయిడ్స్ వ్యాధి లక్షణాలు అని అన్నారు. సురక్షితం కాని సంభోగంలో పాల్గొనటం, కలుషితరక్త మార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సీరంజలను, బ్లేడ్ లను ఉపయోగించటం వల్ల, బార్బర్ షాపులల్లో ఒకరు ఉపయోగించిన బ్లెడ్ లను ఉపయోగించటం వల్ల, సూదితో పచ్చ బొట్లు వేయించుకోవటం ద్వారా ఏయిడ్స్ వ్యాధికి కారణమవుతాయన్నారు వైద్య రంగంలో వచ్చిన పరిశోధన ఫలితాల వల్ల అనేక రకాల మందులు అందుబాటులోనికి వచ్చాయని, వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూ, జీవన శైలిని మార్చుకోవాలన్నారు. మనల్ని మనం కాపాడుకుంటూ, ఎదుటివారిని కూడా ఈ వ్యాధి భారిన పడకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందన్నారు.మనం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే, విలువలతో కూడిన జీవన విధానాన్ని సాగిస్తూ, నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానం, పీచు ఎక్కువగా కలిగిన ఆహారాన్ని తీసుకోవటం, పాలు, పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, చేపలు వంటి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉన్నప్పుడే, జీవితంలో ఏదైనా సాధించగలుగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# 69 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బి గత ప్రభుత్వం హయాంలో మంజూరైన 52 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 30 చిక్కిరి. శ్రీకాంత్






మహేశ్వరం నియోజకవర్గంలోని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి కృషితో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చలువతో నియోజకవర్గంలోని అధిక జనాభా గల ప్రాంతాలలో అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గంలోనే 13బస్తీ దవఖానాలు 09 అర్బన్ హెల్త్ సెంటర్లు ఇప్పటికే 06 ప్రారంభించడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరైన 03 అర్బన్ హెల్త్ సెంటర్లకు ఒక్కొక్క అర్బన్ హెల్త్ సెంటర్కు ఒక కోటి 43 లక్షల రూపాయల నిధులు సాంక్షన్ ఇవ్వడం జరిగిందని అట్టి పనులు నేడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు నేడు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గారు, మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జలపల్లి మున్సిపాలిటీ తుక్కుగూడ మున్సిపాలిటీ నియోజకవర్గ పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలాంటి అవస్థలు పడవద్దని సబితా ఇంద్రా రెడ్డి ముందుచూపు ప్రోత్సలంతో ఇప్పటికే 13 బస్తీ దవాఖానాలు ప్రారంభించడం జరిగింది. 9 అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరు కాగా 6 ఇప్పటికే ప్రారంభించడం జరిగింది అంతేకాకుండా జల్పల్లి మున్సిపాలిటీలో 30 బెడ్ల ఆస్పత్రి మంజూరు అయి సాంక్షన్ రావడం జరిగిందని బడంగ్పేట్ 100 బెడ్ల ఆసుపత్రి ఏర్పాటు కోసం మంజూరు అయినా సాంక్షన్ కోసం ప్రభుత్వం దగ్గర పెండింగ్లో ఉన్నది అని పేర్కొన్నారు. ఆర్ సి ఐ ఎక్స్ రోడ్ నుండి ఎయిర్పోర్ట్ హెూటల్ వరకు 32 కోట్ల రూపాయల నిధులతో 2.60 కిలోమీటర్ల 150 ఫీట్ల రోడ్డుకు ఆనాటి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాంక్షన్ ఇవ్వడం జరిగిందని అట్టి పనులకు కూడా నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రంగం చూసిన అంతంత గానే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన నడుస్తుంది అని ఈ రంగం పైన కానీ ఏ శాఖ పైన గాని కనీస అవగాహన లేకుండా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ, మరియు బాలాపూర్ మెడికల్ ఆఫీసర్, జల్పల్లి మున్సిపాలిటీ చైర్మన్ మరియు కార్పొరేటర్లు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు భారీగా పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిసిఎల్ అధికారిని నియమించాలి...

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




పెద్దపల్లి లోని శాంతినగర్ సిఐటియు ఆఫీసులో జరిగింది, ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ,, డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లాలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రకటనలు చేయాలని విజ్ఞప్తి చేశారు పెద్దపల్లి జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు పూర్తయిన నేటికీ డీసీఎల్ కార్మిక శాఖ అధికారి నియమించకపోవడం మూలంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి కరీంనగర్ వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు కార్మికుల,యజమానుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిసిఎల్ కార్మిక శాఖ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.గత ఐదు సంవత్సరాల కింద రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు అయ్యిందని దాని నిర్మాణానికి స్థలం కూడా సేకరించారని కానీ నేటి వరకు దాని నిర్మాణం ప్రారంభించ లేదని, ప్రతి నెల వేలాది మంది కార్మికుల నుండి నిజమాన్యాలనుండి కోట్లాది రూపాయలు ఈఎస్ఐ స్కీముకు బదిలీ అవుతున్న ఇక్కడి కార్మికుల, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం లేదని, వైద్యానికి హైదరాబాద్ వెళ్ళవలసిన దుస్థితి నెలకొందని ఇప్పటికైనా వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిర్మించి కార్మికుల కుటుంబాలకు వైద్యం అందించాలని, జిల్లాలో కొత్తగా నెలకొల్పుతున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, ఎన్టిపిసి, సింగరేణి యాజమాన్యాలు కార్మికుల సంఘాలతో చేసుకున్న ఒప్పందాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని,ఒప్పందాలను అమలు చేసే విధంగా యాజమాన్యాలను ఆదేశించాలని,అన్నారు, పెండింగ్ లో ఉన్న కనీస వేతనాల జీవలను సవరించి నెలకు కనీస వేతనం 26 వేలుగా నిర్ణయిస్తూ వెంటనే కొత్త జీవోలు ఇవ్వాలని, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలుకు వెంటనే చర్యలు తీసుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి, సహాయ కార్యదర్శి ఎం, రామాచారి,సిపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, వి, నాగమణి,జి, లక్ష్మారెడ్డి, ఎండి,కాజా, ఎస్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జాతర తేదీలు ఖరారు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర నిర్వహించే తేదీలను ఆలయ కమిటీ శనివారం ఖరారు చేసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ మాసంలో నిర్వహించే ఈ జాతర మహోత్సవములు ఈసారి 03-02-2025 సోమవారం నుండి 11-02-2025 మంగళవారం వరకు తొమ్మిది రోజులు పాటు నిర్వహించబడును అని గ్రామస్తులు సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చుక్క గణేష్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన కొండా దంపతుల వీరాభిమాని యాకూబ్



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

కొండా దంపతుల ఆదేశాల మేరకు కోట రాజా చిన్ని-అనూష ల వివాహ వేడుకలో పాల్గొన్న వరంగల్ 39వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కొండా వీరాభిమాని యాకూబ్.

## ఘనంగా ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమ నాయకులు పెద్దపల్లి మాజీ ఎంపీ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడారని పార్లమెంట్లో తెలంగాణ బిల్ పాస్ చేయడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారువారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల శివశంకర్ ,మాటురి శ్రీనువాస్ , బండారి ఐలయ్య , కందుల అశోక , సుధాకర్ రెడ్డి ,గడ్డం రాజకుమార్ , కర్క మోహన్ రెడ్డి , శీలం మల్లరెడ్డి ,మేర శంకరయ్య , మకోటి ఓదెలు , శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం కార్యాలయంలో రైతు పండుగ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం అధ్యక్షులు కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన రైతు పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా సొసైటి చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి మాట్లాడతూ, మన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఒకే దఫాలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ మరియు ధాన్యం కొనుగోలు లొ క్వింటాకి 500 రూపాయల బోనస్ ను ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కు రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేస్తూ, నేడు మన తెలంగాణ రాష్ట్రం ధాన్యం పండించటంలో దేశం లో మొదటి స్థానం లో ఉందని, సంఘం ధ్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలు 7ప్రారంబించామని, ధాన్యం అమ్మిన రైతులకు మద్దతు ధర తో పాటు బోనస్ కూడా చెల్లిస్తామనం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యలమంచి శ్రీనుబాబు, బొల్లి వెంకటరావు, కాలవ పూర్ణయ్య, పిచోడి వెంకటేష్, పాయం చలపతి, కొమరం భద్రమ్మ, ఉబ్బా భద్రయ్య, సొసైటి సీఈవో హిమబిందు, సిబ్బంది గంగరాజు, అసిస్టెంట్ రిజిస్టర్ బి. రాజు, సురేష్, రైతులు పాల్గోన్నారు.

## ఎం.జీ.ఎం.(పి.పీ.యూనిట్)ను వ్యాక్సినేషన్ సెంటర్ ను పరిశీలించిన డి.ఐ.ఒ.డాక్టర్.ఐ.ప్రకాశ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ ఎం.జీ.ఎం. హాస్పిటల్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ.యూనిట్)ను వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్.ఐ.ప్రకాశ్.

ఎం.జీ.ఎం.(పీ.పీ.యూనిట్) లో వ్యాధి నిరోధక టీకాలు నిల్వ చేసే కోల్డ్ చైన్ సిస్టంను పరిశీలించి,రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా డి.ఐ.ఓ. డాక్టర్. ప్రకాష్ మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని స్టాఫ్ ను కోరారు.ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని,చలి తీవ్రత ఎక్కువగా ఉందని ఇలాంటి సమయంలో బయట తిరుగడం మంచిది కాదని తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి, ఏ.ఎన్.ఎం. జమున ,ఎం.ఎన్.ఓ.రామ రాజేష్ ఖన్నా, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవించండి. మీకు ఇచ్చిన దాంట్లో వారికి సహాయం చేయండి.

జమాతే ఇస్లామి హింద్ రామవరం శాఖ మహిళ అధ్యక్షురాలు శ్రీమతి నస్రా.
ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 30/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం )జమాతే ఇస్లామి ఆధ్వర్యంలో కొత్త గూడెం పట్టణం లోని హెడ్ ఆఫీస్ వద్ద గల వృద్ధాశ్రమం లో ఈ రోజు వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఆయువు, ఆరోగ్యం, ఆనందం , ఐశ్వర్యం ముసలి తల్లి సేవ లో ఉన్నాయి అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని, అలాంటి వృద్ధులు సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ధనవంతులు ఇలాంటి వృద్ధాశ్రాలకు చేయుతను ఇవ్వాలని కోరారు. జమాతే ఇస్లామి హింద్ తమ సహాయ సహకారాలు అందజేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు పర్వీన్ సుల్తానా, షాహెదా, షమీం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు గుడ్ న్యూస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, యూనివర్సిటీల ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సొసైటీలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ఐఆర్/మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు మూల వేతనంపై 5 శాతం ఐఆర్ మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు...

### రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### రైతు పండుగ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీట వేసిందని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా బచ్చన్నపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దేశంలో ఎక్కడా కూడా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్క రూపాయి రుణమాఫీ చేశారా అని నిలదీశారు బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకు పెద్ద మొత్తంలో వేలాది కోట్ల రుణాలు మాఫీ చేస్తుందని కానీ రైతులను పట్టించుకోదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం రైతులు పేదల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ఓ-శ్రీధర్, ఆయిల్ఫెడ్ జిల్లా ఇంచార్జి-శంకర్, ఎంఏవో-విద్యాకర్ రెడ్డి, హెచ్ ఓ-రవికాంత్, ఏఈవోలు- పి.రాజు,భాగ్య, హారిక, విఘ్నేశ్వరి, కర్ణాకర్, జయరాజు.ఆయిల్ఫెడ్ ఏరియా అధికారి -పి.శశికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్ మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, ఆముదాల మల్లారెడ్డి, ఎండి మసూద్,హరిబాబు, వేముల వెంకట్ గౌడ్, జ్యోతి భాస్కర్, గుర్రపు బాలరాజు,ఎద్దు హరీష్, బోయిని కొండ స్వామి, సందెల రాములు, దిడిగా రమేష్ .పోతుల రాముల యాదవ్ ,కోక్కలకొండ బాబు,నిమ్మ కరుణాకర్ రెడ్డి,వద్ది ఎల్లయ్య, చింతల కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

### ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల కార్యదర్శిదండుగుల మురళి కృష్ణ




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంరాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ అంశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వ పాఠశాలల బంద్ పిలుపులో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాల ఉన్నత పాఠశాలలు బంద్ నిర్వహించి అనంతరం బచ్చన్నపేట మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఆర్థిక స్థోమత లేని పేదలు ఎందరో తమ కన్న బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టళు ,, గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తుంటే ప్రభుత్వమైతే, విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు బాల బాలికలకు కార్పొరేట్ స్థాయి విద్యనూ అందిస్తున్నామని చెబుతున్నారు!తప్ప క్షేత్ర స్థాయి లో ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ లాంటి గురుకుల లు వసతి గృహాలు ప్రభుత్వ పాఠశాలను జిల్లా అధికారులు పర్వేక్షణ లేదని! మాటలు చెప్తున్నా ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రాణాలు పోయినా పట్టించు కోవడం లేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులలు , వసతి గృహలలో హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్ పాయిజన్తో విద్యార్థుల అస్వస్థత, హాస్టల్లోకి వన్యప్రాణులు రావడం లాంటి ఘటనలతో ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలు పోతున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేదని ప్రభుత్వం పై వారు మండి పడ్డారు. ఇ లాంటి పరిస్థితి లో విద్యార్థుల భయాందోళనలకు గురవుతున్నారు అన్నారు ఇలా నేడు హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించకపోతే హాస్టల్ అంటే విద్యార్థులకు, తల్లి దండ్రులు భయం తో ధడేల్ అనే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల లో చదివే విద్యార్థులకు న్యాణ్యమై భోజనం ఏర్పాటు చేయాలనీ నిర్లక్ష్యం చేస్తున్న ఆఫీసర్స్,వర్డెన్స్ పై చెర్యలు తీసుకునే వరకు పెద్ద ఎత్తున్న ఉద్యమలు చేస్తాంఅన్నారు.. . .. ఈ కార్యక్రమం మండల కమిటీ సభ్యులు సాగర్,అఖిల్, నిఖిల్, ముఖేష్, యుగంధర్, సూర్య తదితరులు పాల్గొన్నారు

# ఊరు ప్రజల కోసం బస్టాండు కట్టిస్తున్న...

### మున్సిపల్ కౌన్సిలర్, మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చనపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని ,కేసిరెడ్డిపల్లి గ్రామంలో మున్సిపల్ కౌన్సిలర్, మల్లవరం అరవింద్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం బస్టాండ్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. శనివారం గ్రామం మధ్యలో గల చౌరస్తా వద్ద బస్టాండ్ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ మల్లవరం దివ్యతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ లేక బస్సు కోసం వేచి ఉండే వారు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయన తండ్రి కీ. శే. రిటైర్డ్ టీచర్ మల్లవరం పాపిరెడ్డి జ్ఞాపకార్థం రూ. 3లక్షల వ్యయంతో బస్టాండ్ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి పాటు పడుతూ గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లవరం పురుషోత్తంరెడ్డి. యాదండ్ల బాస్కర్ గౌడ్, తిరుపతిగౌడ్, కండారపు రాజమౌళి, బాల్నె రమేష్, తుడుం రాజు, గాదపాక లింగం, తాళ్లపల్లి సిద్దిరాజయ్య, మామిడాల పర్షయ్య, తుడుం మధు. భైరగోని బాల నర్సయ్య పలువురు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారి హక్కులను కాపాడుదాం...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం ను పురస్కరించుకొని రేపు ఆదివారం సెలవు అయినందున ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామగుండం వారు శనివారం ర్యాలీ నిర్వహించి తదనంతరము సమావేశం జరిపించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి,డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈ సంవత్సరం థీమ్ "టేక్ ద రైట్స్ పాత్" అనగా ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారి హక్కులను కాపాడుతూ వారి ద్వారా వ్యాది ఇతరులకు సోకకుండా చూద్దాం వ్యాధి సోకిన వారు మరియు హెచ్. ఐ.వి. సోకే అవకాశం ఉన్న ఇతర దుర్బలుల హక్కులను కాపాడినపుడు వారు సరికాని సంపాదన మార్గాలకు పోకుండా ఉంటారు, తద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్ ఐ వి/ఎయిడ్స్, స్కౌట్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.